www.prajavinikidi.com
RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక

## విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక
తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
8978701613,7013016545

సంపుటి - 3 సంచిక -239 మంగళవారం 2 డిసెంబర్ 2025 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజిలు -8 వెల - 3/- 01

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

# పాలమూరు బిడ్డగా ఈ గడ్డను అభివృద్ధి చేస్తా

## మక్తల్ సభలో సిఎం రేవంత్ రెడ్డి

- బూర్గుల తరవాత నాకే అవకాశం ఇచ్చారు
- దశాబ్దాల జిల్లా కరువును పారదోలుతా
- గత పదేళ్ల బిఆర్ఎస్ కాలంలో తీవ్రనిర్లక్ష్యం
- ఉమ్మడి ఎపిలోనూ..తెలంగాణలోనూ జిల్లా నిర్లక్ష్యం
- కొడంగల్ ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేస్తా
- సర్పంచ్‌లుగా మనవారినే గెలిపిస్తే మంచిది



నారాయణపేట,**డిసెంబర్1ప్రజావినికిడి,**
పాలమూరు జిల్లాలోని ప్రాజెక్టులను పదేళ్లపాటు గత బిఆర్ఎస్ పాలకులు తీవ్ర నిర్లక్ష్యం చేశారని సీఎం రేవంత్‌రెడ్డి ఆరోపించారు. ఉమ్మడి రాష్ట్రంలోనూ, ప్రత్యేక తెలంగాణలోనూ ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా నిర్లక్ష్యానికి గురైందన్నారు. ఈ ప్రాంతానికి ఏదైనా చేయాలని గతంలో ఏ నేత కూడా అనుకోలేదని విమర్శించారు**మిగతాది 2లో...**



# విపక్షాల ఆందోళన.. వాయిదాల పర్వం

## మొదలైన తొలిరోజు పార్లమెంట్ సమావేశం

న్యూఢిల్లీ,**డిసెంబర్1ప్రజావినికిడి,**
లోక్‌సభ సమావేశాలు వాయిదాల పర్వంతో మొదలయ్యాయి. శీతాకాల సమావేశాల తొలిరోజే వాయిదా పడింది. సోమవారం ఉదయం 12.00 గంటలకు మళ్లీ ప్రారంభమైన సభలో విపక్ష సభ్యులు.. తమ పట్టు వీడలేదు. సర్, ఢిల్లీ బాంబు పేలుళ్లు, ఢిల్లీలో కాలుష్యం తదితర అంశాలపై చర్చ జరగాల్సిందేనంటూ వారంతా పట్టు పట్టారు. దీంతో మధ్యాహ్నం 2.00 గంటల వరకు సభను వాయిదా వేస్తున్నట్లు స్పీకర్ ఓం బిర్లా ప్రకటించారు. ఉదయం 11.00 గంటలకు పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ప్రారంభమయ్యాయి. ఉభయ సభలు ప్రారంభం కావడంతో.. రాజ్యసభలో ప్రధాని మోదీ ప్రసంగించారు.
**మిగతాది 2లో...**

## తిరుమల పరకామణి కేసు

### నేడు హైకోర్టుకు సిఐడి నివేదిక




తిరుపతి, **డిసెంబర్1ప్రజావినికిడి,**టీటీడీ పరకామణి కేసు విచారణ సోమవారంతో పూర్తి అయినట్టు సమాచారం.. ఈకేసుకు సంబంధించి డిసెంబర్ 2న నివేదికను సమర్పించాల్సిందిగా హైకోర్టు గడువు విధించిన విషయం తెలిసిందే. దీంతో సీఐడీ అధికారులు మంగళవారం హైకోర్టుకు నివేదికను సమర్పించే అవకాశం ఉంది. హైకోర్టు ఆదేశాల మేరకు పరకామణి కేసును అక్టోబర్ 27న సీఐడీ **మిగతాది 2లో...**

## 'సంచార్ సాథీ' యాప్

### కొత్త స్మార్ట్‌ఫోన్లలో తప్పనిసరి

- ఈ యాప్‌ను వినియోగదారులు డిలీట్ చేయడం సాధ్యం కాదు
- సైబర్ నేరాలు, ఫోన్ల దొంగతనాలను అరికట్టడమే లక్ష్యం
- డిసెంబర్ 1 నుంచి ఈ కొత్త నిబంధన అమల్లోకి
- యాపిల్ వంటి సంస్థల నుంచి వ్యతిరేకత వచ్చే అవకాశం

**డిసెంబర్1ప్రజావినికిడి,**
దేశంలో పెరుగుతున్న సైబర్ నేరాలు, మొబైల్ ఫోన్ల దొంగతనాలకు అడ్డుకట్ట వేసేందుకు కేంద్ర ప్రభుత్వం ఒక కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై దేశంలో విక్రయించే అన్ని కొత్త స్మార్ట్‌ఫోన్‌లలో 'సంచార్ సాథీ' అనే ప్రభుత్వ సైబర్ సెక్యూరిటీ యాప్‌ను **మిగతా 2లో...**




## విశాఖలో గ్లాస్ బ్రిడ్జ్ ప్రారంభం

- హాజరైన ఎంపీ భరత్, ఎమ్మెల్యే రామకృష్ణబాబు
- రూ. 7 కోట్లతో గ్లాస్ బ్రిడ్జ్ నిర్మాణం



2లో.

## విద్యుత్‌లో రూ.50వేల కోట్ల స్కాంకు తెర


- కొత్త డిస్కమ్..థర్మల్ ప్లాంట్‌ల నిర్మాణంలో కమిషన్లు
- విద్యుత్ శాఖను ఎపి ప్రభుత్వం నడుపుతోందా?
- ఎన్టీపిసి తక్కువ రేట్లకే విద్యుత్ ఇస్తామంటే తీసుకోరా
- మీడియా సమావేశంలో బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు



2లో.

## డిజిటల్ అరెస్ట్ స్కామ్‌లపై దర్యాప్తు చేయండి


### సీబీఐకి సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ



2లో.

## ప్రధాని మోదీనే పెద్ద నాటకాలరాయుడు

- : ఖర్గే, జైరాం రమేశ్ ఫైర్
- శీతాకాల సమావేశాల తొలిరోజే విరుచుకుపడిన కాంగ్రెస్ అగ్రనేతలు
- గత 11 ఏళ్లుగా పార్లమెంటరీ సంప్రదాయాలను ప్రభుత్వం కాలరాస్తోందని విమర్శ
- బిల్లులను చర్చ లేకుండానే బుల్డోజ్ చేస్తున్నారని ఆరోపణ



2లో.

## తక్కువ వడ్డీతో రుణాలు మంజూరు చేయండి...

### హడ్కో ఛైర్మన్‌తో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి

### ప్రతిష్టాత్మక ప్రాజెక్టులపై చర్చ



హైదరాబాద్,**డిసెంబర్1ప్రజావినికిడి,**
తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి ప్రాజెక్టులకు తక్కువ వడ్డీ రేటుతో రుణాలు ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హడ్కో ఛైర్మన్ సంజయ్ కులశ్రేష్ఠను కోరారు. హైదరాబాద్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కులశ్రేష్ఠ సోమవారం భేటీ అయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న భారత్ ఫ్యూచర్ సిటీ, హైదరాబాద్ మెట్రో విస్తరణ, ఆర్ఆర్ఆర్, రేడియల్ రోడ్ల **మిగతాది 2లో...**

# ఏపీ సినిమాటోగ్రఫీలో నూతన శకం ప్రారంభం



## ముంబైలో జరిగిన సీఐఐ సమ్మిట్‌లో పాల్గొన్న మంత్రి కందుల దుర్గేశ్

- ఏపీని దేశంలోనే ఉత్తమ సినిమా షూటింగ్ ప్రదేశంగా తీర్చిదిద్దుతామని వెల్లడి
- ప్రపంచస్థాయిలో తెలుగు సినిమా ఒక గ్లోబల్ బ్రాండ్‌గా నిలుస్తోందని వ్యాఖ్య
- రాష్ట్ర సినిమాటోగ్రఫీలో ఒక నూతన శకం ప్రారంభమైందని స్పష్టం

**డిసెంబర్1ప్రజావినికిడి,**
ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే సినిమా షూటింగ్‌లకు అత్యంత అనుకూలమైన రాష్ట్రంగా తీర్చిదిద్దుతామని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేశ్ స్పష్టం చేశారు. ప్రపంచవ్యాప్తంగా తెలుగు సినిమా ఒక గ్లోబల్ బ్రాండ్‌గా గుర్తింపు పొందుతున్న ఈ తరుణంలో, రాష్ట్ర సినిమాటోగ్రఫీ రంగంలో ఒక నూతన శకం ప్రారంభమైందని ఆయన అన్నారు.**మిగతా 2లో...**

# హిల్ట్ పాలసీ పేరుతో వేలకోట్ల కుంభకోణం

## 9 వేల ఎకరాల్లో రియల్‌ఎస్టేట్ వ్యాపారం

### గవర్నర్‌కు ఫిర్యాదు చేసిన బిజెపి -ప్రభుత్వ అక్రమాలకు నిరసనగా 7న ధర్నా



హైదరాబాద్,**డిసెంబర్1ప్రజావినికిడి,** హిల్ట్ పాలసీ పేరుతో రూ.వేలకోట్ల కుంభకోణం జరుగుతోందని గవర్నర్‌కు బిజెపి ఫిర్యాదు చేసింది. తెలంగాణ భాజపా అధ్యక్షుడు రామచందర్‌రావు నేతృత్వంలో పార్టీ ప్రతినిధుల బృందం గవర్నర్‌ను కలిసింది. అక్రమాలు జరగకుండా చూడాలని వినతిపత్రం అందజేసింది. గవర్నర్‌ను కలిసిన వారిలో భాజపా శాసనసభాపక్షనేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్సీ అంజిరెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీరేందర్ గౌడ్, ఎన్వీ సుభాష్ తదితరులు ఉన్నారు. హైదరాబాద్ పారిశ్రామిక ప్రాంతాల్లోని భూములను బహుళ వినియోగ జోన్లుగా మార్చేందుకు ప్రభుత్వం 'హైదరాబాద్ ఇండస్ట్రియల్ ల్యాండ్స్ ట్రాన్స్‌ఫర్మేషన్' (హిల్ట్) పాలసీని అమల్లోకి తెచ్చిన విషయం తెలిసిందే. 'హిల్ట్ పాలసీ ద్వారా అక్రమాలు చేసేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. 9 వేల ఎకరాలను రియల్‌ఎస్టేట్ వ్యాపారం చేసేందుకు **మిగతాది 2లో...**

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక
మంగళవారం 2 డిసెంబర్ 2025

# అవకాశం ఇస్తే గ్రామాన్ని అభివృద్ధి చేస్తా

## అల్లికోల్ తండా కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి రవీందర్ నాయక్





**ప్రజావినికిడి, (శంషాబాద్):** అల్లికోల్ తండా గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి రవీందర్ నాయక్ అప్పుడే ప్రచారం మొదలుపెట్టారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం అల్లికోల్ తండా కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా రవీందర్ నాయక్ రవీందర్ నాయక్ తన నామినేషన్ శనివారం దాఖలు చేశారు. అనంతరం తన మద్దతుదారులతో కలిసి ప్రచారం మొదలుపెట్టాడు. ఈ సందర్భంగా రవీందర్ నాయక్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ, గ్రామ అభివృద్ధి కొరకు అహర్నిశలు కృషి చేస్తానని అన్నారు అభివృద్ధికి పాటుపడే తనకు తప్పకుండా ఓటు వేయాలని ప్రతి ఒక్కరిని పేరుపేరునా కోరుతున్నానని అన్నారు గ్రామంలోని ప్రతి ఒక్కరూ మద్దతు తనకు సంపూర్ణంగా ఉందని తాను గ్రామ సర్పంచ్ గా గెలుపొందడం ఖాయమన్నారు. ఎవరికి ఏ కష్టం వచ్చినా గ్రామంలోనే ఉంటూ ప్రతి ఒక్కరికి సేవ చేయడం నాకర్ధవ్యంగా భావిస్తానన్నారు.

# సీనియర్ కాంగ్రెస్ నాయకులు పి.నాగేశ్వర్ రావును పరామర్శించిన కోలన్ హన్మంత్ రెడ్డి



**ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలో దూలపల్లి మాజీ వార్డ్ మెంబెర్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు పి.నాగేశ్వర్ రావు గత కొని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నారన్న విషయం తెలుసుకోని వారి నివాసానికి వెళ్లి పరామర్శించి మనోధైర్యనిచ్చిన నియోజకావర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ కోలన్ హన్మంత్ రెడ్డి. ఈ కార్యక్రమం లో కొమ్మేపల్లి అధ్యక్షులు బైరి ప్రశాంత్ గౌడ్, బహదూర్ పల్లి మాజీ సర్పంచ్ మైసిగారి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కొంపల్లి లో లిక్కర్ మార్ట్ ను ప్రారంభించిన కోలన్ హన్మంత్ రెడ్డి.. సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి..



**ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కొంపల్లి లో నిఖిల్ రెడ్డి మరియు సంతోష్ రెడ్డి నూతనంగా ఏర్పాటు చేసుకున్న లిక్కర్ మార్ట్ ని ముఖ్య అతిథిలుగా పాల్గొని ప్రారభమించిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి మాజీ డీసీసీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి. ఈ కార్యక్రమం లో కొంపల్లి మున్సిపాలిటీ అధ్యక్షులు బైరి ప్రశాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# బ్రిడ్జి నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

## :బిఆర్ఎస్ ఎల్పి విప్,ఎమ్మెల్యే కెపి.వివేకానంద్..



**ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):** సుభాష్ నగర్ పైప్లైన్ రోడ్డులో నూతనంగా చేపడుతున్న స్టీల్ బ్రిడ్జి నిర్మాణ పనులను బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ వివిధ శాఖల అధికారులతో క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉండే ఈ స్టీల్ బ్రిడ్జి నిర్మాణ పనులను దాదాపు 56 కోట్ల రూపాయలతో చేపడుతున్నామని, ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. ఈ బ్రిడ్జి నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయడం ద్వారా ట్రాఫిక్ రద్దీని తగ్గించడంతో పాటు ప్రజలకు సౌకర్యంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పేట్ బషీరాబాద్ ఏసిపి వెంకట్ రాంరెడ్డి, మేడ్చల్ ట్రాఫిక్ సీఐ మధుసూదన్, జీహెచ్ఎంసీ ప్రాజెక్ట్స్ ఈఈ శ్రీనాథ్ రెడ్డి, డీఈఈ వెంకట రమణ, ఏఈఈ శోభన్ జిహెచ్ఎంసి ఈఈ లక్ష్మీ గణేష్, డీఈ పాపమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల కోసం ప్రజాసేవలో ఉంటా...

## పెద్ద షాపూర్ తాండ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి గా సభావాత్ రవి నాయక్...






**ప్రజావినికిడి, (శంషాబాద్):డిసెంబర్ 1:**

రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండల పరిధిలోని పెద్ద షాపూర్ తాండ గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా సభావాత్ రవి నాయక్ నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ, గ్రామ అభివృద్ధి కోసం పాటుపడే అభ్యర్థులను గెలిపించాలని లక్ష్యంతో గ్రామస్తులు ఉన్నారన్నారు మా తండాలో అభివృద్ధి ఏ విధంగా చేయాలని విషయాన్ని గ్రామంలోని అందరితో మాట్లాడి సమిష్టిగా నిర్ణయం తీసుకొని అభివృద్ధి చేస్తామన్నారు అభివృద్ధిలో ప్రతి ఒక్కరిని భాగస్వామ్యం చేస్తామని హామీ ఇస్తున్నట్టు చెప్పాడు వ్యక్తిగత అభివృద్ధి కాకుండా గ్రామాభివృద్ధికి తోడ్పాటు అందిస్తానన్నారు. విద్యావంతుడిగా యువకుడిగా ప్రజాసేవలో ప్రజల కోసం నిత్యం ఉంటున్నటువంటి తనకి ఈ స్థానిక ఎలక్షన్ లో సర్పంచ్ గా రవి నాయక్ కి అవకాశం ఇవ్వాలని ఆయన పెద్దషాపూర్ తాండ గ్రామ ప్రజలని, ఆయన కోరారు. అలాగే ప్రజా సమస్యలు తెలిసిన వ్యక్తిగా నిత్యం ప్రజల్లోనే ఉంటూ ప్రతి సమస్య పరిష్కారం కోసం పనిచేస్తానని ప్రభుత్వం నుంచి వచ్చే అన్ని పథకాలను లబ్ధిదారులందరికీ అందే విధంగా చూస్తానని ఆయన అన్నారు. ప్రజలకు స్వచ్ఛందంగా సేవ చేశానని తనకి సర్పంచ్ గా అవకాశం ఇస్తే పెద్ద షాపూర్ తాండ అభివృద్ధికి కృషి చేస్తానని, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం నుంచి వచ్చినటువంటి అన్ని పథకాలను లబ్ధిదారులందరికీ అందేలా చేస్తానని, సర్పంచ్ గా అవకాశం ఇచ్చి పెద్ద షాపూర్ తండా ప్రజల ఆశీస్సులు ఉండాలని గ్రామ ప్రజలని ఆయన కోరారు మన ఊరు పరిస్థితిలో ఏ విధంగా ఉన్నాయి అనే విషయాలను గమనించి పాటుపడడానికి కృతనిచ్చేయంతో ఉన్న తనను ఎన్నికల్లో గెలిపించాలని కోరుకున్నారు అభివృద్ధికి పాటుపడే తనకు తప్పకుండా ఓటు వేయాలని ప్రతి ఒక్కరిని పేరుపేరునా కోరుతున్నాను అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద షాపూర్ తాండ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలను తక్షణం పరిష్కరించాలి..

## అడ్వర్టయిజ్మెంట్ల బకాయిలను చెల్లించాలి.. జాప్యం చేస్తే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన..

## -టీడబ్ల్యూజేఎఫ్ కన్వీనర్ మామిడి సోమయ్య..-సమాచార భవన్ ఎదుట జర్నలిస్టుల భారీ ధర్నా..




**ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):డిసెంబర్ 01:**
తమ దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ జర్నలిస్టులు సోమవారం హైదరాబాద్ మాసబ్ ట్యాంక్ లోని రాష్ట్ర సమాచార శాఖ కమీషనరేట్ (సమాచారభవన్) ఎదుట ధర్నా నిర్వహించారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) ఆధ్వర్యంలో జరిగిన ఈ ధర్నాలో ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాలకు చెంది అనేక మంది జర్నలిస్టులు పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని జర్నలిస్టులు ముక్తకంఠంతో నిరసించారు. సమస్యలను పరిష్కరించాలంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు, రాష్ట్ర కన్వీనింగ్ కమిటీ కన్వీనర్ మామిడి సోమయ్య ధర్నానుద్దేశించి మాట్లాడుతూ, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేండ్లు కావస్తున్నా... జర్నలిస్టుల సమస్యలు ఏ ఒక్కటీ పరిష్కరించలేదని, కనీసం కొత్త అక్రెడిటేషన్ కార్డులు ఇచ్చే పరిస్థితిలో ప్రభుత్వం లేదని అన్నారు. జర్నలిస్టులకు ఇస్తామన్న ఇళ్లస్థలాల ఊసే లేదని, కోర్టు తీర్పు సాకుతో ప్రభుత్వం కాలయాపన చేస్తుందని అన్నారు. ఆరోగ్య భీమా పథకాన్ని అటకెక్కించారని, చిన్న మధ్య తరహా పత్రికలను సంక్షోభంలో పడేసారని మామిడి సోమయ్య ధ్వజమెత్తారు. జర్నలిస్టులకు గత ప్రభుత్వం తీరని అన్యాయం చేసిందంటే... అంతకంటే ఎక్కువగా ఈ ప్రభుత్వం అన్యాయం చేస్తోందని అన్నారు. జర్నలిస్టుల సమస్యలను త్వరగా పరిష్కరిస్తామంటూ ముఖ్యమంత్రి, సమాచార శాఖ మంత్రి పలు మార్లు హామీలిచ్చారే తప్ప ఆచరణలో పెట్టలేదని, చివరికి జర్నలిస్టుల ప్రతినిధిగా ఉన్న మీడియా అకాడమీ ఛైర్మన్ కూడా కమిటీల పేరుతో కాలయాపన చేసి చివరికి చేతులెత్తేశారని విమర్శించారు. సుప్రీకోర్టు తీర్పును సాకుగా చూపుతూ జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వడం లేదని, ఇది చాలా అన్యాయమని, ప్రత్యామ్నాయ జీవో ద్వారా జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. జర్నలిస్టుల సమస్యలలో ప్రధానమైన ఇండ్ల స్థలాలు, అక్రెడిటేషన్ కార్డులు, హెల్త్ కార్డులతో పాటు జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్, కార్పొరేట్ స్కూళ్ళలో ఉచిత విధ్య, సీనియర్ జర్నలిస్టులకు పెన్షన్, మహిళా జర్నలిస్టులకు ప్రత్యేక సదుపాయాలు కల్పించాలని, చనిపోయిన జర్నలిస్టు కుటుంబానికి ప్రభుత్వం ఇస్తున్న లక్ష రూపాయల సహాయాన్ని రూ.10 లక్షలకు పెంచాలని డిమాండ్ చేశారు. చిన్న పత్రికలను ఎంపానెల్ లో చేర్చాలని, అడ్వర్టయిజ్మెంట్ పెంటింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని మామిడి సోమయ్య కోరారు. ఈ ధర్నాలో ఫెడరేషన్ రాష్ట్ర కన్వీనింగ్ కమిటీ కో-కన్వీనర్లు పులిపలుపుల ఆనందం, వల్లాల జగన్, బండి విజయ్ కుమార్, తన్నీరు శ్రీనివాస్, ఆర్.వెంకటేశ్వర్లు, కుడుతాడి బాపురావు, ఎం.యాదగిరి, కె.పాండురంగారావు, వివిధ జిల్లాల నాయకులు కంతేటి రమాదేవి, పద్మనాభరావు, ఉదయ్ భాస్కర్ రెడ్డి, గిరిబాబు, అక్బర్ పాషా, పంతాటి రవీందర్, పి.గోపాల్, ఎం.గోపాల్, జక్కుల విజయకుమార్, స్వామిదాస్, మిట్టపల్లి మధు, సత్యగౌడ్, సత్యనారాయణ, శ్రీనివాస్ గౌడ్, పర్వతాలు, నీల నరేష్, మల్లేష్, అశోక్, శంకర్, డప్పు రామస్వామి, మంజులరెడ్డి, శాంతి, సౌభాగ్యవతి, సుష్మ,, శివపార్వతి తదితరులు పాల్గొన్నారు. అనంతరం సమాచార పౌరసంబధాల శాఖ కమీషనర్ కు ఇచ్చే వినతి పత్రాన్ని జాయింట్ డైరెక్టర్ డీ ఎస్ జగన్ కు అందజేశారు. జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కరించేందుకు కృషి చేస్తానని జగన్ హామీ ఇచ్చారు.

# బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ అభివృద్ధికి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తాం..

## -కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి..



**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):** సోమవారం రోజు బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో ప్రారంభించిన సీ.సీ రోడ్ల పనులను బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి కాలనీ వాసులతో కలిసి పర్యవేక్షించడం జరిగింది. సాయిరాం కాలనీలో 17.50 లక్షల రూపాయలతో సీ.సీ. రోడ్ల నిర్మాణం ఆఫీసర్స్ కాలనీలో 34.00 లక్షల రూపాయలతో సీ.సీ. రోడ్ల నిర్మాణంఎన్జీవోస్ కాలనీలో 21.00 లక్షల రూపాయలతో సీ.సీ.రోడ్ల నిర్మాణంశ్రీపురం కాలనీ లో 18.0 లక్షల రూపాయలతో సీ.సీ రోడ్ల నిర్మాణంఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, డివిజన్ పరిధిలోని ప్రతి కాలనీలో త్వరలోనే ఒకటొకటిగా ప్రతి అభివృద్ధి సమస్యల పరిష్కారానికి కృషి చేసే విధంగా చర్యలు తీసుకుంటామని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సాయిరాం కాలనీ అధ్యక్షులు వెంకటేశ్వర్లు, ఆఫీసర్స్ కాలనీ అధ్యక్షులు బాలాజీ, శ్రీపురం కాలనీ ఫేస్ 2 అధ్యక్షులు ముత్యంరావు పార్టీ డివిజన్ అధ్యక్షులు విష్ణువర్ధన్ రావు, రంగారెడ్డి అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి శ్రీధర్ రావు, ప్రధాన కార్యదర్శి గంగం ప్రేమ్ నాథ్, విష్ణువర్ధన్ రెడ్డి, ఉపాధ్యక్షులు జయపాల్ రెడ్డి, ఓబిసి మోర్చా అధ్యక్షులు మహేష్ గౌడ్, బీజేవైఎం అధ్యక్షులు సురేష్ కుమార్, నాయకులు సుధీర్, హరికృష్ణ, మధుసూదన్ రెడ్డి, గిరి, శివకుమార్, సాయిరాం తదితరులు ఉన్నారు.

# దేవేందర్ నగర్ డబల్ బెడ్ రూమ్ భూమిని కాపాడండి

## సిపిఐ నేతల వినతి..



**ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):**
గాజులరామారం సర్కిల్ లోని దేవేందర్ నగర్ లో డబల్ బెడ్ రూమ్ కి అనుకోని ఉన్న భూమి ప్రభుత్వానిదేనని గతంలో కబ్జా చేస్తే అప్పటి ఎమ్ ఆర్ ఓ గౌతమ్ కూల్చివేశారని కానీ నేడు మళ్ళీ దాన్ని కోర్ట్ ఆర్డర్ పేరుతో కబ్జాచేసారని కానీ అది ప్రజల ఉపయోగం కోసం ప్రభుత్వం విడిచి పెట్టిందని కావున వెంటనే ఏడి సర్వే చేసి స్థలానికి కాపాడాలని నేడు ఎమ్ ఆర్ ఓ లేనందుకు వల్ల ఆర్ఐ కలీమ్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్, మండలం కార్యదర్శి స్వామి, కోశాధికారి సదానంద్, జంబూ పాల్గొన్నారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# జర్నలిస్టుల సమస్యలను తక్షణం పరిష్కరించాలి

**-అడ్వర్టయిజ్మెంట్ల బకాయిలను చెల్లించాలి.. -జాప్యం చేస్తే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన..**
**-టీడబ్ల్యూజేఎఫ్ కన్వీనర్ మామిడి సోమయ్య.. -సమాచార భవన్ ఎదుటజర్నలిస్టుల భారీ ధర్నా..**




**ప్రజావినికిడి,(హైదరాబాద్):**
తమ దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ జర్నలిస్టులు సోమవారం హైదరాబాద్ మాసబ్ ట్యాంక్ లోని రాష్ట్ర సమాచార శాఖ కమీషనరేట్ (సమాచారభవన్) ఎదుట ధర్నా నిర్వహించారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) ఆధ్వర్యంలో జరిగిన ఈ ధర్నాలో ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాలకు చెంది అనేక మంది జర్నలిస్టులు పాల్గొన్నారు.రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని జర్నలిస్టులు ముక్తకంఠంతో నిరసించారు.
సమస్యలను పరిష్కరించాలంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.ఈ సందర్భంగా ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు,రాష్ట్ర కన్వీనింగ్ కమిటీ కన్వీనర్ మామిడి సోమయ్య ధర్నానుద్దేశించి మాట్లాడుతూ,
రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేండ్లు కావస్తున్నా... జర్నలిస్టుల సమస్యలు ఏ ఒక్కటీ పరిష్కరించలేదని, కనీసం కొత్త అక్రెడిటేషన్ కార్డులు ఇచ్చే పరిస్థితిలో ప్రభుత్వం లేదని అన్నారు. జర్నలిస్టులకు ఇస్తామన్న ఇళ్లస్థలాల ఊసే లేదని,కోర్టు తీర్పు సాకుతో ప్రభుత్వం కాలయాపన చేస్తుందని అన్నారు. ఆరోగ్య భీమా పథకాన్ని అటకెక్కించారని, చిన్న మధ్య తరహా పత్రికలను సంక్షోభంలో పడేసారని మామిడి సోమయ్య ధ్వజమెత్తారు. జర్నలిస్టులకు గత ప్రభుత్వం తీరని అన్యాయం చేసిందంటే...అంతకంటే ఎక్కువగా ఈ ప్రభుత్వం అన్యాయం చేస్తోందని అన్నారు. జర్నలిస్టుల సమస్యలను త్వరగా పరిష్కరిస్తామంటూ ముఖ్యమంత్రి, సమాచార శాఖ మంత్రి పలు మార్లు హామీలిచ్చారే తప్ప ఆచరణలో పెట్టలేదని, చివరికి జర్నలిస్టుల ప్రతినిధిగా ఉన్న మీడియా అకాడమీ ఛైర్మన్ కూడా కమిటీల పేరుతో కాలయాపన చేసి చివరికి చేతులెత్తేశారని విమర్శించారు. సుప్రీకోర్టు తీర్పును సాకుగా చూపుతూ జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వడం




లేదని,ఇది చాలా అన్యాయమని, ప్రత్యామ్నాయ జీవో ద్వారా జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.జర్నలిస్టుల సమస్యలలో ప్రధానమైన ఇండ్ల స్థలాలు,అక్రెడిటేషన్ కార్డులు,హెల్త్ కార్డులతో పాటు జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్,కార్పొరేట్ స్కూళ్ళలో ఉచిత విధ్య,సీనియర్ జర్నలిస్టులకు పెన్షన్, మహిళా జర్నలిస్టులకు ప్రత్యేక సదుపాయాలు కల్పించాలని, చనిపోయిన జర్నలిస్టు కుటుంబానికి ప్రభుత్వం ఇస్తున్న లక్ష రూపాయల సహాయాన్ని రూ.10 లక్షలకు పెంచాలని డిమాండ్ చేశారు. చిన్న పత్రికలను ఎంపానెల్ లో చేర్చాలని, అడ్వర్టయిజ్మెంట్ పెంటింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని మామిడి సోమయ్య కోరారు.ఈ ధర్నాలో ఫెడరేషన్ రాష్ట్ర కన్వీనింగ్ కమిటీ కో-కన్వీనర్లు పులిపలుపుల ఆనందం,వల్లాల జగన్,బండి విజయ్ కుమార్,తన్నీరు శ్రీనివాస్, ఆర్.వెంకటేశ్వర్లు, కుడుతాడి బాపురావు, ఎం.యాదగిరి, కె.పాండురంగారావు, వివిధ జిల్లాల నాయకులు కంతేటి రమాదేవి, పద్మనాభరావు, ఉదయ్ భాస్కర్ రెడ్డి, గిరిబాబు,అక్బర్ పాషా,పంతాటి రవీందర్,పి.గోపాల్, ఎం.గోపాల్,జక్కుల విజయకుమార్, స్వామిదాస్,మిట్టపల్లి మధు,సత్యగౌడ్, సత్యనారాయణ, శ్రీనివాస్ గౌడ్, పర్వతాలు,నీల నరేష్ ,మల్లేష్, అశోక్,శంకర్,డప్పు రామస్వామి,శాంతి, సౌభాగ్యవతి,సుష్మ, మంజులారెడ్డి, శివపార్వతి తదితరులు పాల్గొన్నారు. అనంతరం సమాచార పౌరసంబధాల శాఖ కమీషనర్ కు ఇచ్చే వినతి పత్రాన్ని జాయింట్ డైరెక్టర్ డీ ఎస్ జగన్ కు అందజేశారు. జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కరించేందుకు కృషి చేస్తానని జగన్ హామీ ఇచ్చారు.

## సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ని కలిసిన ప్రజలు..



**ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుందిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు,వివిధ కాలనీల సభ్యులు, మరియు తదితరులు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ని కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసారు.ఈ సందర్భంగా పలు సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు.వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలియజేశారు.

## పోలీస్ కిష్టయ్య త్యాగం మరువలేనిది

**: నీలం మధు ముదిరాజ్.. ఘనంగా కిష్టయ్య వర్ధంతి..**





**ప్రజావినికిడి,(పటాన్చెరువు):** ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణాలను అర్పించిన పోలిస్ కిష్టయ్య త్యాగం మరువలేనిదని కాంగ్రెస్ పార్టీ మెదక్ పార్లమెంట్ ఇన్చార్జి నీలం మధు ముదిరాజ్ కొనియాడారు. సోమవారం ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలోని చిట్కుల్ ఎన్ఎంఆర్ కార్యాలయంలో పోలీస్ కిష్టయ్య వర్ధంతి వేడుకలను నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన కిష్టయ్య చిత్రపటానికి నీలం మధు ముదిరాజ్ పూలమాలలు వేసి ఘన నివాళు లను అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఉద్యమాన్ని ఉధృతం చేసేందుకు తన ప్రాణాన్ని సైతం లెక్కచేయకుండా తనని తాను కాల్చుకుని ప్రాణాలు అర్పించిన వీరుడు కిష్టయ్యేనని ఆయన అన్నారు.పోలీస్ కిష్టయ్య త్యాగాన్ని రాష్ట్ర ప్రజలు ఎన్నటికీ మరువలేరని,వారి గుండెల్లో చిరస్మరణియుడిగా చెదరని ముద్ర వేసుకున్నారని ఆయన అన్నారు.కిష్టయ్య ఆత్మకు శాంతి చేకూరాలని,ఆయన ఆశయాలకు అనుగుణంగా రేవంత్ రెడ్డి పాలన కొనసాగుతుందన్నారు.

## జూకల్ గ్రామంలో కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థి మన్నె మల్లారెడ్డి ప్రచారం



**ప్రజావినికిడి, (శంషాబాద్):**రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలంలోని జూకల్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి మన్నే మల్లారెడ్డి అప్పుడే ప్రచారం మొదలుపెట్టారు. సోమవారం సాయంత్రం జూకల్ గ్రామంలోని ఇంటింటికి తిరుగుతూ పంచాయతీ ఎన్నికల్లో తనకు ఓటు వేసి తప్పకుండా గెలిపించాలని ఓటర్లందరినీ అభ్యర్థిస్తున్నారు తనను గెలిపిస్తే జూకల్ గ్రామాన్ని శంషాబాద్ మండలంలోని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానన్నారు. వార్డు మెంబర్లు అందరిని కలుపుకొని పోతూ గ్రామంలో ఇంటింటికి తిరిగి సమస్యలను గుర్తించి వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారమయ్యేలాగా చేస్తానని హామీ ఇస్తున్నారు ఏ సమస్య ఉన్నా ప్రజలు తమ దృష్టికి తేవాలని సమస్య ఉన్న బస్తీల్లో ప్రజలందరినీ పిలిపించి సంప్రదించి వారందరూ ఆమోగ్యపరిచినట్లుగా సమస్యలను పరిష్కరిస్తానన్నారు. మహిళా గ్రూపులకు ఏ కష్టాలు ఉన్నా తన దృష్టికి తేవాలన్నారు. అలాగే వ్యవసాయ కూలీలు వ్యవసాయ కార్మికులు తాము ఎదుర్కొంటున్న సమస్యలను దృష్టికి తెస్తే ఒక సర్పంచ్ గా తప్పకుండా ఆ సమస్యలన్నీ పరిష్కరిస్తానన్నారు మొత్తం మీద ఈ ఎన్నికల్లో నన్ను ఆదరించి సర్పంచ్ గా గెలిపించాలని విజ్ఞప్తి చేశారు అప్పుడే ప్రచారం మొదలెట్టడం చూసిన గ్రామస్తులు ఆయనకు మద్దతు ఇవ్వడానికి ముందుకు వస్తున్నారు.దీంతో తన గెలుపు ఖాయమని మల్లారెడ్డి భీమా వ్యక్తం చేస్తున్నారు మల్లారెడ్డి ప్రచారానికి మద్దతుగా మాజీ సర్పంచ్ లు శ్రీనివాసరెడ్డి,సత్య కుమార్ యువ న్యాయవాది పవీణ్ కుమార్ గౌడ్,గోవర్ధన్ రెడ్డి,ఏ రూప వర్ధన్ రెడ్డి గ్రామంలోని యువజన సంఘాల సభ్యులు తదితరులు ప్రచారంలో పాల్గొన్నారు.



## క్రీడల ద్వారా శారీరక దారుఢ్యం,మానసిక స్థైర్యం

**విద్యార్థి దశ నుండే క్రీడలపై ఆసక్తి పెంపొందించుకోవాలి..**

**పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి..**

**బీరంగూడలో ఘనంగా ముగిసిన 4వ వరల్డ్ పవర్ లిఫ్టింగ్ కాంగ్రెస్ రాష్ట్ర స్థాయి ఓపెన్ ఛాంపియన్షిప్ పోటీలు**

**విజేతలకు సొంత నిధులచే రెండు లక్షల రూపాయల నగదు బహుమతులు అందజేత..**




**ప్రజావినికిడి,అమీన్పూర్ :**ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులు చదువుతోపాటు క్రీడలపై ఆసక్తి పెంపొందించుకోవాలనఇందుకు తల్లిదండ్రులు సంపూర్ణ సహకారం అందించాలని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు.ఆదివారం సాయంత్రం అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని బీరంగూడ బాలాజీ ఫంక్షన్ హాలులో వరల్డ్ పవర్ లిఫ్టింగ్ కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 4వ ఓపెన్ స్టేట్ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్షిప్ పోటీల ముగింపు కార్యక్రమానికి ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం విజేతలకు రెండు లక్షల రూపాయల సొంత నగదు తో నగదు బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,రాష్ట్ర స్థాయి పోటీలకు పటాన్చెరు వేదికగా నిలవడం సంతోషకరమన్నారు. నేటితరం యువత మొబైల్ ఫోన్లు,డ్రగ్స్, బెట్టింగ్లు,రీల్స్ అంటూ తమ విలువైన యవ్వనాన్ని కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బాల్యం నుండే పిల్లలకు క్రీడలపై ఆసక్తి పెంపొందించేలా తల్లిదండ్రులు సంపూర్ణ సహకారం అందించాలన్నారు. నియోజకవర్గంలో క్రీడల అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందించడంతోపాటు.. నిరుపేద క్రీడాకారులకు ఆర్థిక సహకారం అందిస్తున్నామని తెలిపారు. నియోజకవర్గం వ్యాప్తంగా ఐదు మినీ స్టేడియాలు నిర్మిస్తున్నామని.. పటాన్చెరులో ఏడు కోట్ల యాభై లక్షల రూపాయలతో మైత్రి స్టేడియం ఆధునికరించడం జరిగిందని గుర్తు చేశారు.స్వతహాగా క్రీడాకారుడైన తాను క్రీడల అభివృద్ధికి ఎల్లప్పుడూ అండగా ఉంటానని తెలిపారు. క్రీడ పోటీల నిర్వహకురాలు ఇంటూరి రేఖను ప్రత్యేకంగా అభినందించారు.

## రెండు లక్షల 50 వేల రూపాయల ఎల్ఓసిని అందజేసిన ఎమ్మెల్యే జిఎంఆర్



**ప్రజావినికిడి,(పటాన్చెరు):**
ఆపత్కాలంలో నిరుపేదలకు మెరుగైన వైద్యం అందించడంలో ముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలుస్తోందని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు.
ఇంద్రేశం మున్సిపల్ పరిధిలోని రామేశ్వరంబండ వీకర్ సెక్షన్ కాలనీకి చెందిన పాలోత్ రఘు గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. మెరుగైన వైద్య చికిత్స కోసం స్థానిక శాసనసభ్యులు జిఎంఆర్ ద్వారా ఎల్ ఓ సి కోసం దరఖాస్తు చేసుకున్నారు.ఈ మేరకు సీఎంఆర్ఎఫ్ ద్వారా మంజూరైన రెండు లక్షల 50 వేల రూపాయల ఎల్ఓసిని ఎమ్మెల్యే జిఎంఆర్ సోమవారం పటాన్చెరు లోని తన కార్యాలయంలో రఘు కుటుంబ సభ్యులకు అందజేశారు.

## స్పూఫింగ్‌తో విమానాల రాకపోకలకు అంతరాయం

### అలాంటి సమస్య కలగలేదన్న కేంద్రమంత్రి రామ్మోహన్

న్యూఢిల్లీ,**డిసెంబర్1ప్రజావినికిడి,** జీపీఎస్ స్పూఫింగ్‌తో విమానాల రాకపోకలకు ఎలాంటి అంతరాయం కలగలేదని కేంద్ర విమానయానశాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు చెప్పుకొచ్చారు. సంప్రదాయ నావిగేషన్ సహాయంతో రన్‌వేను ఆపరేట్ చేశారని వివరించారు. ఢిల్లీ విమానాశ్రయంలో జీపీఎస్ స్పూఫింగ్‌పై వైసీపీ ఎంపీ నిరంజన్‌రెడ్డి అడిగిన ప్రశ్నకు కేంద్ర విమానాయన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు సమాధానం ఇచ్చారు. ఇటీవల ఢిల్లీ విమానాశ్రయంలో ల్యాండింగ్ సమయంలో జీపీఎస్ స్పూఫింగ్ జరిగిందని పైలట్స్ రిపోర్ట్స్ వచ్చాయని.. కంటెంజెన్సీ ప్రొసీజర్స్ ద్వారా ఈ పరిస్థితిని అధిగమించాయని తెలిపారు. . కోల్‌కతా, అమృత్‌సర్, ముంబై, హైదరాబాద్, బెంగళూరు చెన్నైలలో కూడా జీపీఎస్ స్పూఫింగ్ జరిగినట్లు రిపోర్ట్స్ వచ్చాయని గుర్తుచేశారు. గ్లోబల్ బెస్ట్ ప్రాక్టీసెస్ ఉపయోగించి గ్రౌండ్ బేస్ నావిగేషన్ ఉపయోగిస్తున్నామని చెప్పుకొచ్చారు. విమానాల రంగంలో మాల్వేర్ ద్వారా సైబర్ దాడులు జరుగుతున్నాయని.. అడ్వాన్స్‌డ్ సైబర్ సెక్యూరిటీ ద్వారా ఈ దాడులను ఎదుర్కొంటున్నామని తెలిపారు. ఎప్పటికప్పుడు రక్షణాత్మక విధానాల ద్వారా సైబర్ దాడులను అధిగమిస్తున్నామని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు.

---------

## కారులో కుక్కతో పార్లమెంట్‌కు రేణుకాచౌదరి

### అభ్యంతరం చెప్పిన బిజెపి ఎంపిలు


screengrab from video posted on X by @ANI

న్యూఢిల్లీ,**డిసెంబర్1ప్రజావినికిడి,**పార్లమెంటు శీతాకాల సమావేశాల తొలిరోజైన సోమవారంనాడు ఆసక్తికరమైన పరిణామం చోటుచేసుకుంది. కాంగ్రెస్ ఎంపీ రేణుకాచౌదరి కారులో ఒక కుక్కను పార్లమెంటు ప్రాంగణానికి తీసుకువచ్చారు. ఇది గమనించిన భద్రతాసిబ్బంది ఆ కుక్కను తిరిగి ఆమె నివాసానికి పంపేశారు. దీనిపై బీజేపీ విమర్శలు గుప్పించింది. ఇది ఎంపీలకు ఇచ్చిన ప్రత్యేక అధికారాలను దుర్వినియోగం చేయడమమే అవుతుందని విమర్శించింది. అయితే దీనిపై రేణుకా చౌదరి ఘాటుగా స్పందించారు. 'ఒక మూగజీవి కారులో ఉంటే వారికి ఎందుకు అంత ఇబ్బంది? దీనిపై ఏదైనా చట్టం ఉందా? నేను వస్తుండగా దారిలో ఒక స్కూటరు, కారు ఢీకొన్నాయి. చిన్న కుక్క రోడ్డుపై తిరుగుతోంది. దానికి దెబ్బతగిలి ఉంటుందని అనిపించి దానిని కారులో ఎక్కించుకున్నాను. నేరుగా పార్లమెంటుకు వచ్చాను. వెంటనే దాన్ని వెనక్కి పంపించేశాను. కారు వదిలిపెట్టినట్టే కుక్క విషయంలోనూ చేశాను. దీనిపై చర్చించేదేముంది? కుక్కపిల్ల ఎవరినీ కరవదు. నిజంగా కాట్లు పడిన వారు పార్లమెంటులో కూర్చున్నారు. వాళ్లు ప్రభుత్వాన్ని నడుపుతున్నారు. మేము మూగజీవాలను ప్రేమిస్తాం. పార్లమెంటులో కూర్చుని ప్రతిరోజూ మాపై విరుచుకుపడే వాళ్ల గురించి మేము మాట్లాడదలచు కోలేదని అన్నారు. రేణుకాచౌదరి చర్యను బీజేపీ ఎంపీ జగదాంబికా పాల్ తప్పుపట్టారు. పెంపుడు జంతువులను పార్లమెంటుకు తీసుకురావడం ఎంపీలకు ఇచ్చిన ప్రత్యేక హక్కులను దుర్వినియోగం చేయడమే అవుతుందన్నారు. జవాబుదారీతనం అనేది తప్పనిసరిగా ఉండాల్సిందేనని పేర్కొన్నారు.

-------------------

## టిటిడి పరిధిలోని ఆలయాల్లోనూ అన్నప్రసాదం


### తిరుమల తరహాలో నిర్వహించాలి: టిటిడి ఇవో

తిరుపతి,**డిసెంబర్1ప్రజావినికిడి,**): తిరుమల తరహాలోనే టిటిడి పరిధిలోని ఆలయాల్లోనూ భక్తులకు అన్న ప్రసాదాలు అందించాలని ఈవో అనిల్ కుమార్ సింఘాల్ అధికారులను ఆదేశించారు. దీనివల్ల భక్తులకు ఇబ్బందులు ఉండవని అన్నారు. దీనిపై నివేదిక ఇవ్వాలన్నారు. తితిదే పరిధిలోని ఆలయాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులపై ఈవో సమీక్షించారు. తితిదే పరిధిలోని ఆలయాల్లో అన్నప్రసాదాల పంపిణీకి సంబంధించి అన్న ప్రసాదాలు తయారు చేసే పోటు సిబ్బందికి శిక్షణ ఇవ్వాలని, అన్న ప్రసాదాల పంపిణీ సవ్యంగా నిర్వహించేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఆలయాల్లో ఇప్పటివరకు పంపిణీ చేస్తున్న అన్న ప్రసాదాలపై రోజు వారీ నివేదికను తయారు చేయాలన్నారు. తితిదే ఉద్యోగుల్లో ఇప్పటికీ ఇతర మతాలకు చెందిన వారు ఉంటే వారిని గుర్తించి నివేదిక రూపొందించాలన్నారు. దేశవ్యాప్తంగా తితిదే పరిధిలో చేరిన చారిత్రక ఆలయాలకు, ఇతర ఆలయాలకు, ఏయే ఆలయాలకు వేదపారాయణదారులను నియమించాలి? ఎంత మంది అర్చకులను నియమించాలి? అనే అంశాలపై సమగ్ర నివేదిక రూపొందించాలని సంబంధిత అధికారులను ఈవో ఆదేశించారు. తితిదే పరిధిలోకి వచ్చిన ప్రతి ఆలయానికి సంబంధించి ప్రామాణిక నిర్వహణ పక్రియ (ఎస్.ఓ.పి) రూపొందించి వచ్చే సమావేశంలో నివేదించాలన్నారు. శ్రీనివాస కల్యాణాలను క్రమంగా నిర్వహించేందుకు వీలుగా క్యాలెండర్ ఆఫ్ ఈవెంట్స్‌ను రూపొందించాలన్నారు. తద్వారా భక్తులకు ముందుగానే కల్యాణానికి సంబంధించిన సమాచారం తెలుస్తుందని చెప్పారు. అమరావతిలోని వెంకటపాలెంలో ఉన్న శ్రీవేంకటేశ్వర ఆలయ విస్తరణ పనులపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. 25 ఎకరాల్లో ఇప్పటికే ఉన్న ఆలయంతో పాటు, ఇకపై నిర్మించనున్న కల్యాణ కట్ట, అర్చకులు, సిబ్బంది క్వార్టర్స్, ప్రాకారం, గోపురాలు, పుష్కరిణి, తదితర నిర్మాణాలపై కార్యాచరణ సిద్ధం చేయాలని ఇంజినీరింగ్ అధికారులకు ఈవో సూచించారు.

--------------

## పత్తి కొనుగోళ్లకు తొలగిన అడ్డంకి

### జిన్నింగ్ మిల్లుల యాజమాన్యాలతో తుమ్మల చర్చలు



హైదరాబాద్,**డిసెంబర్1ప్రజావినికిడి,** పత్తి సేకరణకు అడ్డంకులు తొలిగాయి. మంత్రి తుమ్మల నాగేశ్వర రావు చొరవతో జిన్నింగ్ మిల్లులు పత్తి కొనుగోళ్లకు అంగీకరించాయి. దీంతో రైతులకు ఇక్కట్లు తప్పనున్నాయి.

రాష్ట్రంలో పత్తి కొనుగోళ్లపై జిన్నింగ్ మిల్లులు, కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) మధ్య నెలకొన్న ప్రతిష్టంభన తొలగింది. సీసీఐ తీసుకొచ్చిన కొన్ని నిబంధనలను రాష్ట్రంలోని జిన్నింగ్ మిల్లులు వ్యతిరేకించడంతో ఇటీవల కొనుగోళ్లు నిలిచిపోయాయి. దీంతో రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఈ సమస్యపై దృష్టి సారించి.. సీసీఐ, జిన్నింగ్ మిల్లుల యాజమాన్యాలతో పలు దఫాలుగా చర్చలు నిర్వహించారు. ఈ అంశంపై కేంద్ర మంత్రులతో పాటు సీసీఐ సీఎండీతో మాట్లాడి.. నిబంధనల్లో మార్పులు చేసేందుకు అంగీకరించేలా ఒప్పించారు. దీంతో రాష్ట్రంలో నోటిఫై చేసిన మొత్తం 330 మిల్లుల్లో పత్తి కొనుగోళ్లు తిరిగి ప్రారంభం కానున్నాయి. రాష్ట్రంలో ఇప్పటి వరకు సీసీఐ మొత్తం 3.66 లక్షల టన్నుల పత్తిని సేకరించింది. రైతుల వద్ద నిల్వ ఉన్న పత్తిని పూర్తి స్థాయిలో కొనుగోలు చేసేలా ఇకపై సీసీఐ, జిన్నింగ్ మిల్లులు పనిచేస్తాయని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు.

# స్థానిక ఎన్నికల్లో విజయమే లక్ష్యం.

### - కాంగ్రెస్ నేతలు భారీగా కసరత్తు



**అనంతగిరి: డిసెంబర్1ప్రజావినికిడి,**

గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మద్దతుదారులే 100 శాతం గెలవాలని కోదాడ శాసనసభ్యులు ఇచ్చిన దిశానిర్దేశంతో స్థానిక అధికారపక్ష నాయకులు ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. పైస్థాయి నాయకత్వం ఆదేశాల వెంట ప్రతిపక్ష పార్టీలకు చెందిన సీనియర్ నాయకులు కూడా సర్వశక్తులు వినియోగిస్తూ ప్రచారాన్ని వేగవంతం చేస్తున్నారు.పల్లె పోరు అనంతరం జడ్పీ%-%ఎంపీపీ, తదుపరి పురపాలక ఎన్నికలు జరిగే అవకాశం ఉండటంతో ఏ విధంగా అయినా విజయాన్ని తమ ఖాతాలో వేసుకోవాల్సిందే అనే ధృడసంకల్పంతో కాంగ్రెస్ నాయకత్వం ముందుకు సాగుతోంది.గ్రామ స్థాయి నుంచి మండల స్థాయి వరకు నాయకులు సమన్వయంతో పనిచేస్తూ ఈ ఎన్నికలను పార్టీ ప్రతిష్టకు సంబంధించిన పోరాటంగా చూస్తున్నట్లు తెలుస్తోంది...గ్రామపంచాయతీ ఎన్నికలు అంటేనే పోటీ ఎక్కువగా ఉంటుంది. స్థానికంగా ఉండే బడా నాయకులు రిజర్వేషన్ల ఆధారంగా బరిలో నిలిచేందుకు ప్రయ త్నాలు చేస్తారు. జిల్లాలో ఆదివారం నుంచి రెండో విడత నామినేషన్ల పర్వం ప్రారంభమైంది. డిసెంబరు 3 నుంచి మూడో విడత ప్రారంభంకానుంది. స్థానిక పోరులో నిలిచేం దుకు ఆశావహులు అంచనాలు వేసుకుంటు న్నారు. అయితే ఎన్నికల్లో వచ్చే ఖర్చు వారిలో భయాన్ని రేకెత్తిస్తోంది. గత అసెంబ్లీ ఎన్నికల కంటే ఈసారి రెండింతలు ఖర్చు భరించాల్సి వస్తుందని అభ్యర్థులు తర్జనభర్జన పడుతున్నారు.

## ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణపై చర్చ

### ప్రభుత్వం సిద్దంగా ఉందని తెలిపిన కిరణ్ రిజిజు



**న్యూఢిల్లీ, డిసెంబర్1ప్రజావినికిడి,**ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణపై చర్చ జరపాలని కోరుతున్న విపక్షాల డిమాండ్‌ను కేంద్ర ప్రభుత్వం తోసిపుచ్చడం లేదని, ఆ ప్రతిపాదన పరిశీలనలో ఉందని కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు చెప్పారు. ఎస్ఐఆర్, ఎన్నికల సంస్కరణలపై చర్చకు టైమ్‌లైన్ షరతు పెట్టవద్దని విపక్షాలకు విజ్ఞప్తి చేశారు. పార్లమెంటు శీతాకాల సమావేశాల తొలిరోజైన సోమవారంనాడు రాజ్యసభలో కిరణ్ రిజిజు మాట్లాడుతూ, అఖిలపక్ష సమావేశంలో విపక్ష పార్టీలు తమ దృష్టికి తీసుకువచ్చిన ఏ అంశాన్ని కూడా తాము తక్కువగా చూడటం లేదని చెప్పారు. 'ఎస్ఐఆర్ అంశంపై చర్చను తోసిపుచ్చడం లేదు. అది ప్రభుత్వ పరిశీలనలో ఉంది. అయితే ఇవాళే చర్చ జరపాలని మీరు షరతు పెడితే కష్టం. ఎందుకంటే ప్రభుత్వం స్పందించేందుకు కొంత సమయం కావాలి' అని రిజిజు అన్నారు. ఎస్ఐఆర్, ఎన్నికల సంస్కరణల అంశంపై విపక్షాల డిమాండ్‌ను తాము తోసిపుచ్చడం లేదన్నారు. ఏ అంశాన్నీ చర్చించేందుకు ప్రభుత్వం సిద్ధంగా లేదని ఎవరూ ఊహించుకోవాల్సిన పని లేదని చెప్పారు. దేశవ్యాప్తంగా ఎస్ఐఆర్ పక్రియ చేపట్టాలని ఈసీఐ తీసుకున్న నిర్ణయాన్ని విపక్షాలు తప్పుపడుతుండటంతో దీనిచుట్టూ వివాదం ముసురుకుంది. కేంద్ర ప్రభుత్వం ఆదివారంనాడు నిర్వహించిన అఖిలపక్ష సమావేశంలో కూడా ఎస్ఐఆర్ పక్రియపై చర్చ జరగాలని ప్రతిపక్ష పార్టీలు కోరుకుంటున్నట్టు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం దృష్టికి తెచ్చింది. లోక్‌సభలో మూడో పెద్ద పార్టీగా ఉన్న సమాజ్‌వాదీ పార్టీ సైతం ఇదే డిమాండ్ చేసింది. ఎస్ఐఆర్ పక్రియపై ప్రభుత్వాన్ని నిలదీస్తామని ఆ పార్టీ ప్రకటించింది. పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ సారథ్యంలోని టీఎంసీ సైతం ఎస్ఐఆర్‌పై చర్చ జరగాలని కోరుతోంది. ఎస్ఐఆర్ పని ఒత్తిడి కారణంగా పలువురు బూత్ స్థాయి అధికారులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారంటూ టీఎంసీ ఆందోళన వ్యక్తం చేస్తోంది. తక్షణం ఎస్ఐఆర్ పక్రియను నిలిపివేయాలంటూ పలు పార్టీలు సుప్రీంకోర్టును సైతం ఆశ్రయించాయి. అయితే ఎస్ఐఆర్ గురించి తప్పుడు సమాచారం వ్యాప్తి చేయవద్దని విపక్ష పార్టీలను ఈసీ కోరింది.

## ఏసీబీ డీఎస్పీ అధికారి ముసుగులో వసూళ్లు


### ఎపికి చెందిన శ్రీను తదితరుల ముఠా అరెస్ట్

వరంగల్, **డిసెంబర్1ప్రజావినికిడి,**

ఏసీబీ డీఎస్పీ అధికారి ముసుగులో ప్రభుత్వ అధికారులను బెదిరిస్తూ బలవంతపు వసూళ్లకు పాల్పడుతున్న ఘరానా ముఠాను పోలీసులు అరెస్టు చేశారు. ప్రధాన నిందితుడితో పాటు అతడికి సహకరించిన మరో నలుగురిని వరంగల్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మరో ముగ్గురు నిందితులు పరారీలో ఉన్నట్లు వెల్లడించారు. అరెస్టయిన నిందితుల నుంచి పోలీసులు ఐదు ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. ప్రధాన నిందితుడు రాచంపల్లి మంగళ శ్రీను అలియాస్ వాసు(45)ని సత్యసాయి పుట్టపర్తి జిల్లా వేలమద్ది గ్రామానికి చెందినవాడిగా గుర్తించారు. మిగతావారు కర్ణాటకకు చెందినవారిగా గుర్తించారు. ప్రస్తుతం సూర్యప్రకాశ్, తాటిమర్రి వేణు, కొత్తకోట రమణ పరారీలో ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు. ఈ అరెస్టుకు సంబంధించిన వివరాలను వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ మీడియాకు వెల్లడించారు. ప్రధాన నిందితుడు రాచంపల్లి శ్రీనివాస్.. ప్రభుత్వ శాఖల్లోని ఉన్నత పదవుల్లో పనిచేస్తున్న ప్రభుత్వ అధికారులతో పాటు పదవీ విరమణకు దగ్గరలో ఉన్న ఉద్యోగులను లక్ష్యంగా చేసుకొని వారికి ఏసీబీ డీఎస్పీనంటూ ఫోన్ చేసేవాడు. మీ మీద అవినీతి ఆరోపణలు వచ్చాయి, కేసు నమోదైంది. ఈ కేసు నుంచి బయటపడాలంటే డబ్బులు ఇవ్వాల్సి ఉంటుంది అని బెదిరించి సులభంగా డబ్బులు సంపాదించాలనుకున్నాడు. ఇందులో భాగంగా నిందితుడు వరంగల్ జిల్లా రోడ్డు రవాణా శాఖలో మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న తుమ్మల జైపాల్ రెడ్డికి ఫోన్ చేసి ఏసీబీ డీఎస్పీనంటూ బెదిరించి సుమారు రూ.9.96 లక్షలు వివిధ మార్గాల్లో దోచుకున్నాడు. దీంతో బాధితుడు ఇచ్చిన ఫిర్యాదుతో మిల్స్ కాలనీ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు. సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతోనే 2002లో ద్విచక్ర వాహనం చోరీతో దొంగతనాలు మొదలుపెట్టిన శ్రీనివాస్.. ఆ తర్వాత నకిలీ పోలీస్ అధికారిగా అవతారమెత్తి రాయలసీమ ప్రాంతంలో జరిగిన పలు చోరీ కేసుల్లో అరెస్టు అయిన నిందితుల కుటుంబ సభ్యుల్ని టార్గెట్‌గా చేసుకొని వారిని బెదిరించి బంగారం, డబ్బు దోపిడికి పాల్పడ్డాడు. సుమారు 50 కేసుల్లో నిందితుడిగా ఉండటంతో పోలీసులు అతడిని గుర్తించి అరెస్టు చేసి జైలుకు తరలించారు. అయినా తన వ్యవహార శైలిని మార్చుకోని శ్రీనివాస్.. జైలు నుంచి విడుదలయ్యాక కర్ణాటకలోని బెంగుళూరు, ఏపీలోని రాయలసీమ ప్రాంతాల్లో 41కి పైగా చైన్ స్నాచింగ్ కేసుల్లో అరెస్టయి మరోసారి జైలుకెళ్లాడు. మళ్లీ విడుదలై సులభంగా డబ్బును సంపాదించాలనే లక్ష్యంతో నకిలీ ఏసీబీ డీఎస్పీగా అవతారమెత్తి ప్రభుత్వ ఉద్యోగులను ఫోన్ ద్వారా బెదిరించి సుమారు రూ.50 లక్షలకు పైగా దోపిడీ చేశాడు.

## పది ఉత్తమ పోలీస్ స్టేషన్లలో శామీర్ పేట

### కేంద్ర హోంశాఖ ఎంపికలో స్టేషన్‌కు చోటు




హైదరాబాద్, **డిసెంబర్1ప్రజావినికిడి,** తెలంగాణ పోలీసింగ్ వ్యవస్థ మరోసారి జాతీయ స్థాయిలో గుర్తింపును చాటింది. కేంద్ర హోంశాఖ దేశవ్యాప్తంగా ఎంపిక చేసిన 10 ఉత్తమ పోలీస్ స్టేషన్లలో.. సైబరాబాద్ కమిషనరేట్‌కు పరిధిలోని శామీర్‌పేట్ పోలీస్ స్టేషన్ ఏడో స్థానాన్ని దక్కించుకుంది. రాష్ట్ర స్థాయిలో అగ్రస్థానాన్ని సాధించింది. దీంతో శామీర్‌పేట స్టేషన్ అధికారులకు అభినందనలు వెల్లువెత్తాయి. పోలీస్ ఉన్నతాధికారులు స్టేషన్ అధికారులను అభినందించారు. దిల్లీలోని ఘాజీపూర్ ల్యాండ్‌ఫిల్ పోలీస్‌స్టేషన్ తొలిస్థానంలో ఉంది. ఏటా ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తున్న, వృత్తిపరమైన ప్రమాణాలను పాటిస్తున్న పది ఉత్తమ పోలీస్ స్టేషన్లను హోంశాఖ ఎంపిక చేస్తుంటుంది. ఈ ఎంపిక పక్రియలో స్టేషన్ పనితీరు, పరిపాలనా సామర్థ్యం, ఫిర్యాదుదారులతో, బాధితులతో సిబ్బంది వ్యవహరించే తీరు, ఫిర్యాదుల పరిష్కారం, పోలీస్ స్టేషన్ రికార్డులు, డాక్యుమెంటేషన్ నిర్వహణను పరిశీలిస్తారు. ఈ అన్ని ప్రమాణాలలో శామీర్‌పేట్ స్టేషన్ ప్రతిభ కనబర్చడం ద్వారా దేశంలో ఏడో అత్యుత్తమ స్టేషన్‌గా, రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలిచింది. శామీర్‌పేట్ పోలీస్ స్టేషన్ సాధించిన ఈ ఘనత పట్ల ఆ స్టేషన్ సిబ్బందికి ఉన్నతాధికారుల నుంచి అభినందనలు వెల్లువెత్తాయి. మేడ్చల్ డీసీపీ కోటిరెడ్డి, ఏడీసీపీ పురుషోత్తం, ఏసీపీ మేడ్చల్ బాలగంగిరెడ్డితో పాటు స్టేషన్ ఇన్‌స్పెక్టర్ శ్రీనాథ్.. మొత్తం సిబ్బందిని ఈ సందర్భంగా అభినందించారు. ప్రతి సంవత్సరం దేశవ్యాప్తంగా 10 ఉత్తమ పోలీస్ స్టేషన్లను ఎంపిక చేసే ఈ పక్రియలో, సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్‌కు చెందిన శామీర్పేట్ పోలీస్ స్టేషన్ రాష్ట్రంలో అగ్రస్థానాన్ని, దేశంలో ప్రతిష్టాత్మకమైన ఏడో ర్యాంకును సాధించడం విశేషం.


## హైదరాబాద్‌లో అజయ్ దేవ్‌గన్ ఫిల్మ్ సిటీ

### గ్లోబల్ సమ్మిట్‌లో ఎంఓయూకు సిద్దం

హైదరాబాద్, **డిసెంబర్1ప్రజావినికిడి,** తెలంగాణలో గ్లోబల్ సమ్మిట్ కోసం ఏర్పాట్లు ఘనంగా జరుగు తున్నాయి. ఈ నెల 8, 9 తేదీల్లో ఫ్యూచర్ సిటీలో జరగనున్న ఈ గ్లోబల్ సమ్మిట్‌కు హాజరు కావాల్సిందిగా వివిధ రంగాలకు చెందిన మూడు వేల మంది ప్రతినిధులకు ప్రత్యేకంగా ఆహ్వానాలు పంపారు. గ్లోబల్ సమ్మిట్ కోసం ప్రత్యేక వేదికను ఫ్యూచర్ సిటీలో రూపొందిస్తున్నారు. సమ్మిట్‌లో భాగంగా మూడు వేల డ్రోన్లతో షోను ఏర్పాటు చేస్తున్నారు హైదరాబాద్‌లో అజయ్ దేవ్‌గన్ ఫిల్మ్ సిటీ రూపొందించనున్నారు. ప్రపంచ స్థాయి ఫిల్మ్ సిటీని నిర్మించేందుకు రాష్ట్ర ప్రభుత్వంతో అజయ్ దేవ్‌గన్ ఎంఓయూ కుదుర్చుకో నున్నారు. అలాగే హైదరాబాద్ నగరంలో భారీ పెట్టుబడులు పెట్టేందుకు రిలయన్స్ గ్రూప్ ముందుకు వచ్చింది. వెంటారా కన్జర్వేటరీ నిర్మించేందుకు రిలయన్స్ ఆసక్తిగా ఉంది. వెంటారా యానిమల్ రెస్క్యూ అండ్ రిహాబిలిటేషన్ సెంటర్ ఏర్పాటు చేయబోతోంది. వైల్డ్ లైఫ్ కన్జర్వేటరీ, నైట్ సఫారీ ప్రాజెక్ట్ పర్యాటక రంగానికి భారీ ప్రోత్సాహకం అందించనున్నాయి. గ్లోబల్ సమ్మిట్‌కు భారీ స్పందన లభిస్తోంది. సమ్మిట్‌లో కీలక ఒప్పందాల చేసుకునేందుకు పలువురు పెట్టుబడి దారులు ముందుకు వస్తున్నారు. ఫుడ్‌లింక్ భారీ ఇన్వెస్ట్‌మెంట్ చేయబోతోంది. రూ. 3,000 కోట్లు పెట్టుబడి పెట్టనుంది. ఫ్యూచర్ సిటీలో మూడు లగ్జరీ హోటల్స్ నిర్మాణానికి ఒప్పందం కుదుర్చుకోనుంది. ఈ గ్లోబల్ సమ్మిట్ ద్వారా ప్రభుత్వం ప్రత్యేక పాలసీని ప్రకటించనుంది.

# అప్పులు తీర్చే మార్గాలు ఏవీ?

**డిసెంబర్1ప్రజావినికిడి,**
ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విడిపోయి కొత్తంగా రెండు తెలుగు రాష్ట్రాలు ఏర్పడి దాదాపు పుష్కరకాలం కావస్తోంది. రెండు రాష్ట్రాల్లో ఇద్దరు సిఎంలు, కొన్ని పొలిటికల్ పదవులు, డిజిపిలు, సిఎస్‌లు ఏర్పడ్డా ఈ రెండు రాష్ట్రాల్లో సాధించిన అభివృద్ధి శూన్యం. ఉమ్మడి ఎపిగా ఉన్ననాటికి నేటికి..సాధించిన అభివృద్ధి ఏదయినా ఉందంటే అది అప్పులు మాత్రమే. రాజకీయ నేతలకు పాలన చేతగాకపోవడం వల్ల రెండు తెలుగు రాష్ట్రాలు దాదాపు 15లక్షల కోట్ల అప్పుల్లో మునిగిపోయాయి. ఈ అప్పులు ఏ అభివృద్ధికి తార్కాణమో పాలకులు చెప్పాలి. దీనికి ఎవరు బాధ్యులో చెప్పాలి. ఉచిత పథకాలతో రాష్ట్రాలను దివాళా తీయిస్తున్న పాలకుల తీరు వల్ల రాష్ట్రాలు ఎప్పటికీ అభివృద్ధి చెందవు. ప్రజలు కడుతున్న విలువైన ట్యాక్స్ మొత్తాలను ఇలా దుబారా చేయడం ఎంతవరకు న్యాయమో ప్రజలే ఆలోచన చేయాలి. ఎంతకాలమిా ఉచిత పథకాలు ఇస్తారో చెప్పాలి. దీనిని ఏ రకమైన అభివృద్ధి అంటామో కూడా తెలపాలి. ఎందుకంటే రోడ్లు వేయడానికి నిధులు లేవు. అభివృద్ధి పనులకు నిధులు లేవు. సకాలంలో జీతాలు, పెన్షన్లకు నిధులు లేవు. స్కూళ్లు, వైద్యశాలలు కునారిల్లుతున్నాయి. పన్నులు మాత్రం దండిగా వసూలు చేస్తున్నారు. దక్షుడు లేని ఇంటికి పదార్థ వే లక్షలు వచ్చినా..అన్న శతకకారుడి పద్యం ఇప్పుడు ఈ రెండు తెలుగు రాష్ట్రాలకు బాగా సరిపోతుంది. కిలో రూపాయికే బియ్యం, పెన్షన్లు, ఉచితబస్సు, ఉచిత విద్యుత, ఉచిత సిలిండర్, ఉచితంగా ఇళ్లు..ఇలా ఇంచుమించుగా ఇలాంటి పథకాలు రెండు తెలుగు రాష్ట్రాల్లో అమలవుతున్నాయి. ఇదే అభివృద్ధిగా చెబుతూ గొప్పగా ప్రచారం చేసుకుంటున్నారు. పెన్షన్లు పంచడానికి ఎపిలో సిఎం చంద్రబాబు హెలికాప్టర్ వేసుకుని తిరుగుతున్నారు. ఇంతదండగ మారి ఖర్చు ఎందుకో బాబు చెప్పాలి. హెలికాప్టర్ ఖర్చులు తడిసి మోపెడు అవుతున్నాయి. ఇక తెలంగాణలో పదేళ్ల కేసిఆర్ పాలన అప్పులకుప్పగా నిలిచింది. వాటిని సరిచేసుకుని అభివృద్ధి చేసుకుంటూ పోవాల్సిన రేవంత్ సర్కార్ కూడా ఉచిత పథకాలను రద్దు చేయలేకపోతున్నది. ఓట్లు పోతాయన్న భయంతో ఈ పథకాలు కొనసాగిస్తున్నారు. కిలో రూపాయికి బియ్యం ఇవ్వడమే పెద్ద దగా అనుకుంటే ..సన్నబియ్యం ఇవ్వడం పెద్ద సంస్కరణగా చెప్పకుంటున్నారు. ఇక దీనిని దేశవ్యాప్తంగా అమలు చేయాలని ఇటీవల కేంద్రానికి సిఎం రేవంత్ సూచించారు. ఇలాంటి పథకాలు ప్రజలు సోమరులై, ఇళ్లల్‌ఓ కూర్చుని పనులకు పోకుండా ఉంటున్నారు. గ్రామాల్లో లేబర్ కావాలన్నా దొరకడం లేదు.





వ్యవసాయానికి కూలీలు దొరకడం లేదు. ఇవన్నీ తెలిసిన విషయాలే అయినా ఎవ్వరూ పెద్దగా చర్చించడం లేదు. ఇకపోతే రాష్ట్ర అభివృద్ధి, భవిష్యత్తు లక్ష్యాలను దృష్టిలో ఉంచుకుని తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా 'తెలంగాణ రైజింగ్ 2047' విజన్ డాక్యుమెంట్‌ను రూపొందిస్తోంది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తి కావస్తున్న సందర్భంగా, ఈ విజన్ పాలసీ లక్ష్యాలు, ప్రణాళికలపై చర్చిస్తున్నారు. నిజానికి మిగులు ఆదాయం లేకుండా, అప్పులను ఎలా తీర్చాలో తెలప కుండా, ఉచిత పథకాల నుంచి గట్టెక్కడం ఎలాగో చెప్పకుండా తెలంగాణను 2037 వరకు 1 ట్రిలియన్ ఎకానమిాగా మారుస్తామని ప్రకటించడం దారుణం. అంతేనా అంటే ప్రజలను మభ్య పెట్టడం తప్ప మరోటి కాదు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో సిఎంలు ఇద్దరూ అప్పులను తీర్చేందుకు ఉపాయాలు కోరడం లేదు. అప్పుల ఊబినుంచి బయటపడే ప్రయత్నం చేయడం లేదు. 2047 నాటికి 3 ట్రిలియన్ ఎకానమిాగా ఎదగాలన్నదే మా తుది లక్ష్యం అని తెలంగాణ ప్రభుత్వం ఘనంగా ప్రకటించుకుంది. ఈ లక్ష్యాలను సాధించేందుకు వీలుగానే మేము తెలంగాణ రైజింగ్ 2047 డాక్యుమెంట్ పాలసీని రూపొందిస్తున్నట్లు మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. ఈ ప్రణాళికలో ముఖ్యంగా సంక్షేమం, అభివృద్ధి సమానంగా ఉండేలా చూస్తున్నామని, వాటి మధ్య సమతుల్యతను కొనసాగించాలన్నదే తమ ప్రధాన ఉద్దేశమని మంత్రి తెలిపారు. ఈ విజన్ డాక్యుమెంట్ నాలుగు కోట్ల మంది ప్రజల భవిష్యత్తుకు సంబంధించినదని పేర్కొంటు న్నారు. దాని రూపకల్పనలో విస్తృత ప్రజాభిప్రాయాలను పరిగణనలోకి తీసుకున్నామని వెల్లడించారు. దాదాపు 4 లక్షల మంది ప్రజల సూచనలు, ముఖ్యంగా యువకుల అభిప్రాయాలు, సూచనలు తీసుకున్నా మని చెప్పారు. అంతేకాకుండా, అన్ని రంగాల్లోని మేధావులు, నిపుణులతో ఇప్పటివరకు దాదాపు 70 సమావేశాలు ఏర్పాటు చేశామని, అందరి అభిప్రాయాలను తీసుకున్న తరువాతే విజన్ డాక్యుమెంట్‌ను తుదిరూపు ఇస్తున్నామని తెలిపారు. మూడు ట్రిలియన్ ఎకానమిాని ఎలా సాధ్యం చేయాలి అనే అంశాలపై ఇప్పటికే తమ బృందం విస్తృత కసరత్తు చేసిందని వివరించారు. ఈ విజన్ డాక్యుమెంట్‌ను డిసెంబర్ 8, 9 తేదీల్లో జరగబోయే గ్లోబల్ సమ్మిట్‌లో అధికారికంగా ఆవిష్కరించనున్నట్టు తెలిపారు. పెట్టుబడులతో పాటు, కీలకమైన సలహాలు ఇవ్వడానికి చాలా మంది పారిశ్రామిక వేత్తలు ఈ గ్లోబల్ సమ్మిట్‌కి వస్తున్నారని మంత్రి శ్రీధర్ బాబు తెలియజేశారు. అయితే గ్రోత్ ఎలా ఉన్నా..ప్రస్తుతం ప్రభుత్వాలు నడపడానికే కనాకష్టంగా ఉంది. ఈ క్రమంలో తెలంగాణలో విలువైన ప్రభుత్వ ఆధీనంలోని భూములను తెగనమ్ము తున్నారు. భవిష్యత్ అవసరాలకు భూములు లేకుండా చేస్తున్నారు. ఎపిలో పోలవరం ఇంకా పూర్తి కాలేదు. జగన పోతూపోతూ ప్యాలెస్‌లు నిర్మించుకున్నారు. రాజధాని అమరావతికి ఇంకా భూసేకరణ చేస్తున్నారు. లక్ష ఎకరాలు టార్గెట్‌గా బాబు అడుగులు వేస్తున్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు పరిష్కరించకుండా విన్యాసాలు చేస్తూ, అధికారం అనుభవిస్తూ ఐదేళ్లు గడపడం పాలకులు అలవాటు చేసుకున్నారు. ఈ ఐదేళ్లలో ఇలాంటి సాధ్యం కాని ప్రయత్నాలు చేయడం,ప్రజలను మభ్య పెట్టడం చూస్తున్నాం. ఉమ్మడి ఎపి విడివడ్డాక తెలంగాణలో కెసిఆర్, ఎపిలో జగన్, చంద్రబాబులు చెప్పుకోదగ్గ ప్రజాభివృద్ధి కార్యక్రమాలు చేసిన దాఖలాలు శూన్యం. అప్పులు తీర్చే సమర్థత లేని నేతలు ఎన్ని చెప్పినా నమ్మడానికి లేదు. వీరు చేస్తారన్న భరోసా రాదు.

# పెంచలయ్య హత్యతో కామాక్షి వ్యవహారం బట్టబయలు

## ఇన్నేళ్లుగా గంజాయి వ్యాపారంతో చెలామణి -కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికుల డిమాండ్

నెల్లూరు, **డిసెంబర్1ప్రజావినికిడి,**
ప్రజాకళాకారులు, సిపిఎం నాయకులు కె.పెంచలయ్య హత్యకు ప్రధాన సూత్రధారి అరవ కామాక్షి నెల్లూరు నగరంలో గంజాయి సామ్రాజ్యానికి డాన్‌గా వ్యవహరిస్తోంది. నేర సామాజ్యం విస్తరణకు ప్రధాన రాజకీయ పార్టీలను ఆమె వేదిక చేసుకున్నారనే ఆరోపణలు ఉన్నాయి. వైసిపి అధికారంలో ఉన్న సమయంలో మరింత రెచ్చిపోయింది. నగరంలో పలు పోలీస్ స్టేషన్లలో ఆమెపై కేసులు ఉన్నాయి. ఆమె భర్త, తమ్ముడు, బంధువులు అంతా ఇదే వ్యాపారం చేస్తున్నారు. పోలీసులు హెచ్చరికలు జారీ చేస్తున్నా రాజకీయ పార్టీల అండతో కామాక్షి తన కార్యకలాపాలను యథేచ్ఛగా సాగిస్తున్నారు. ఆర్‌డిటి కాలనీలో ఆమె తల్లి, తమ్ముడు, బంధువులు ఉన్నారు. ఇక్కడా గంజాయి సంస్కృతిని పెంచడంతో పెంచలయ్య ఎదుర్కొన్నారు. అక్కడి యూత్‌ను సంఘంగా ఏర్పాటు చేశారు. తమ వ్యాపారానికి అడ్డు వస్తున్నాడనే కక్షతోనే ఆయనను అంత్యంత కిరాతంగా కామాక్షి హత్య చేయిచింది. నెల్లూరు నగరంలో సమాధు తోట (బొడిగాడితోట) ప్రాంతంలో ఉంటున్న ఆమె ఆ ప్రాంతంలోని, ఇతర ప్రాంతాల్లోని కొందరి పేద యువకులను ఆశ చూపించి వారితో గంజాయి విక్రయం, దొంగతనాలు చేయిస్తున్నారు. దీనికి వ్యతిరేకంగా



డివైఎస్ఐ నెల్లూరు నగరంలో ఆందోళన నిర్వహించింది. కేరళ ఎంపి కూడా ఈ ర్యాలీలో పాల్గొన్నారు. ఆ తర్వాత పోలీసులతో కలిసి పెంచలయ్య ఆ ప్రాంతంలో సంఘం ఏర్పాటు చేసి, గంజాయిని విక్రయించనీయకుండా చేశారు. కామాక్షిని కాలనీకి రాకుండా అడ్డుకున్నారు. పెంచలయ్య హత్యతో కామాక్షి నేర సామాజ్యం తెరమీదకు వచ్చింది. నెల్లూరు నగరంతోపాటు, జిల్లా వ్యాప్తంగా గంజాయి సామ్రాజ్యాన్ని విస్తరించినట్టు, చెన్నెయ్, బెంగళూరు ప్రాంతాలకు ఇక్కడి నుంచి గంజాయి సరఫరా చేస్తున్నట్టు, ఇందులో కామాక్షి కీలకంగా వ్యవహరిస్తునట్టు పోలీసులు గుర్తించారు. కేవలం యువకులే కాకుండా కాలేజీ, స్కూల్ పిల్లలను గంజాయికి బానిసలుగా మార్చినట్లు పోలీసులలో విచారణలో తేలింది. కామాక్షి రాజకీయ పలుకుబడి పెంచుకొని తన నేర సామాజ్యాన్ని విస్తరించింది. 2024 ఎన్నికలు, అంతకు ముందు వైసిపికి సన్నిహితంగా మెలిగింది. నెల్లూరు రూరల్ ఎంఎల్ఎ అభ్యర్థి ఆదాల ప్రభాకర్‌రెడ్డి తరపున ప్రచారం నిర్వహించింది. వైసిపి కారణంగానే పోలీసులు ఆమె జోలికి వెళ్లలేదనే ప్రచారం ఉంది. పెంచలయ్య హత్య సూత్రధారి కామాక్షేనని తేలయడంతో పోలీసులు ఆమె మూలలను వెతికి బయటకు తీస్తున్నారు. సత్యనారాయణపురం, పెన్నా ప్రాంతంలో ఇటీవల రూ.80 లక్షలతో నూతన గృహ నిర్మించినట్లు గుర్తించారు. ప్రధాన రాజకీయ పార్టీలకు చందాలు ఇచ్చిందనే ప్రచారం ఉంది. పెంచలయ్య హత్య తర్వాత గంజాయి విషయంలో వైసిపి, టిడిపి ఇరకాటంలో పడ్డాయి. కామాక్షి వైసిపికి చెందిన వారని టిడిపి నేత, నెల్లూరు రూరల్ ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి ఆధారాలతో బయటపెట్టారు. టిడిపికి చెందిన వ్యక్తిగా వైసిపి నేతలు కాకాణి గోవర్ధన్‌రెడ్డి, ఆనం విజయకుమార్‌రెడ్డి ఆరోపించారు. పెంచలయ్య హత్య నేపథ్యంలో మాదక ద్రవ్యాలపై ప్రజా ఉద్యమం రానుంది. కామాక్షితోపాటు ఈ కేసుతో ప్రమేయం ఉన్న అందరినీ శిక్షించాలని ప్రజలు కోరుతున్నారు.

# ప్రపంచ రికార్డు సృష్టించిన టర్కీ మానవరహిత 'కిజెలెల్మా' యుద్ధ విమానం..

**గగనతలంలోని లక్ష్యాన్ని క్షిపణితో విజయవంతంగా ఛేదించిన వైనం**

**ప్రపంచంలో ఈ ఘనత సాధించిన మొట్టమొదటి యూసీఏవీగా గుర్తింపు**

**ఇది వైమానిక చరిత్రలో ఒక నూతన శకమని సంస్థ ప్రతినిధుల వెల్లడి**

**డిసెంబర్1ప్రజావినికిడి,**
ప్రపంచ వైమానిక రంగంలో టర్కీ సరికొత్త చరిత్ర సృష్టించింది. ఆ దేశానికి చెందిన మానవరహిత యుద్ధ విమానం 'కిజెలెల్మా' తొలిసారిగా గగనతలంలోని ఒక జెట్ టార్గెట్‌ను గాలి నుంచి గాలిలోకి ప్రయోగించే క్షిపణితో అత్యంత కచ్చితంగా ఛేదించింది. ఈ అరుదైన ఘనత సాధించిన ప్రపంచంలోనే మొట్టమొదటి మానవరహిత యుద్ధ విమానంగా కిజెలెల్మా రికార్డులకెక్కింది.నవంబర్ 30న సినోప్ ఫైరింగ్ ఏరియాలో ఈ కీలక పరీక్షను నిర్వహించారు. ఈ



ప్రయోగంలో భాగంగా, కిజెలెల్మా యుద్ధ విమానం ఐదు ఎఫ్-15 ఫైటర్ జెట్‌లతో కలిసి ప్రయాణించింది. రాడార్ నుంచి అందిన సమాచారంతో, తన రెక్క కింద అమర్చిన 'గోక్‌డోగన్' క్షిపణిని ప్రయోగించి, టార్గెట్ డ్రోన్‌ను విజయవంతంగా నాశనం చేసింది. ఈ ఆపరేషన్‌లో అసెల్సాన్ సంస్థకు చెందిన 'మురాద్ ఏసా' రాడార్ కీలక పాత్ర పోషించింది.ఈ చారిత్రక విజయంపై టర్కీకి చెందిన ప్రముఖ ప్రైవేట్ రక్షణ రంగ సంస్థ, కిజెలెల్మా తయారీదారు అయిన 'బేకర్' హర్షం వ్యక్తం చేసింది. సంస్థ చైర్మన్, చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్ అయిన సెల్యుక్ బేరక్తార్ మాట్లాడుతూ "వైమానిక చరిత్రలో మేం ఒక కొత్త శకానికి తలుపులు తెరిచాం. ప్రపంచంలో తొలిసారిగా ఒక మానవరహిత యుద్ధ విమానం రాడార్ గైడెన్స్‌తో క్షిపణిని ప్రయోగించి, గగనతల లక్ష్యాన్ని కచ్చితత్వంతో ఛేదించింది" అని వివరించారు.'బేకర్' సంస్థ తన ప్రతిష్ఠాత్మక 'మియస్' ప్రాజెక్టులో భాగంగా కిజెలెల్మాను అభివృద్ధి చేసింది. బేరక్తార్ టీబీ2 డ్రోన్లతో ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన ఈ సంస్థ, ఇప్పుడు కిజెలెల్మాతో మరో ముందడుగు వేసింది. శత్రు రాడార్లకు సులభంగా చిక్కని స్టెల్త్ టెక్నాలజీ, అత్యాధునిక సెన్సార్లు, విమాన వాహక నౌకల నుంచి టేకాఫ్ అయ్యే సామర్థ్యం దీని ప్రత్యేకతలు. భవిష్యత్తులో సూపర్‌సోనిక్ వేగంతో ప్రయాణించే కిజెలెల్మా-బి, కిజెలెల్మా-సి వేరియంట్లను కూడా తీసుకురావడానికి సన్నాహాలు చేస్తున్నారు.

# శ్రీరంగనాథుడికి టిటిడి పట్టువస్త్రాలు సమర్పణ



తిరుమల **డిసెంబర్1ప్రజావినికిడి,**తమిళనాడు శ్రీరంగంలోని శ్రీ రంగనాథ స్వామివారికి సోమవారం టిటిడి చైర్మన్ బీఆర్ నాయుడు దంపతులు పట్టువస్త్రాలు సమర్పించారు. ముందుగా ఆలయం వద్దకు చేరుకున్న టిటిడి చైర్మన్‌కు శ్రీరంగం ఆలయ జాయింట్ కమిషనర్ పి.శివరామన్, ప్రధానార్చకులు సుందరభట్టర్ సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా చైర్మన్ పట్టువస్త్రాలను తలపై పెట్టుకుని ఊరేగింపుగా వెళ్లి స్వామివారికి సమర్పించారు. దర్శనానంతరం ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలను చైర్మన్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో టిటిడి బోర్డు సభ్యులు నరేష్ కుమార్, పలువురు అధికారులు, భక్తులు పాల్గొన్నారు.

# దోపిడీకి పాల్పడుతున్న నిషేధిత సంస్థ సభ్యులు

## ముగ్గరుని అరెస్ట్ చేసిన భద్రతా బలగాలు

ఇంఫాల్, **డిసెంబర్1ప్రజావినికిడి,** దోపిడీలకు పాల్పడుతున్న వివిధ నిషేధ సంస్థలకు చెందిన ముగ్గురు సభ్యులు సహా ఏడుగురిని భద్రతా దళాలు అరెస్టు చేసినట్లు పోలీసులు సోమవారం తెలిపారు. శుక్రవారం మధ్యాహ్నం కామ్జోంగ్ జిల్లాలోని ÷కో అవుట్‌పోస్ట్‌లో నిర్వహించిన సాధారణ తనిఖీల్లో నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు పేర్కొన్నారు. వారి నుండి లెక్కచూపని రూ.57లక్షల నగదును స్వాధీనం చేసుకున్నామని అన్నారు. ఈ నలుగురు ఉగ్రవాద గ్రూపులతో సంబంధాలు కలిగి ఉన్నారని అనుమానిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. పీపుల్స్ రివల్యూషనరీ పార్టీ ఆఫ్ కాంగ్లీపాక్ (పిఆర్ఇపిఎకె)కి చెందిన ఒక సభ్యుడిని ఆదివారం ఇంఫాల్ వెస్ట్ జిల్లాలోని ఖగేంపల్లిలో అతని నివాసం నుండి అరెస్ట్ చేశారని అన్నారు. అతను వైద్యులు, ఆస్పత్రులు, స్కూల్ వ్యాన్ అసోసియేషన్‌లు, పాఠశాలలు, బేకరీ దుకాణాలు, జిమ్‌లపై దోపిడీకి పాల్పడ్డాడని తెలిపారు. నిషేధిత పీపుల్స్ లిబరేషన్ ఆర్మీకి చెందిన ఇద్దరు క్రియాశీల సభ్యులను ఇంఫాల్ తూర్పు జిల్లాలోని కాంగ్లా స్గి÷ మరియు తౌబాల్ జిల్లాలోని ఇంగౌరోక్ నుండి అదుపులోకి తీసుకున్నామని చెప్పారు.

-----------

# శ్రీలంకపై విరుచుకుపడ్డ దిత్వా తుఫాన్

## ఇప్పటికే 334 మంది మృతి...మరో 370మంది గల్లంతు



కొలంబో **డిసెంబర్1ప్రజావినికిడి,** దిత్వా తుపాను శ్రీలంకపై విరుచుకుపడింది. తుపాను ప్రభావంతో ఇప్పటివరకు సుమారు 334మంది మరణించినట్లు అధికారులు సోమవారం తెలిపారు. మరో 370మంది గల్లంతయ్యారని అన్నారు. బదుల్లా, నువారా, ఎలియా మరియు మటలే జిల్లాల్లో ఆదివారం అధిక సంఖ్యలో మరణాలు నమోదయ్యాయని అన్నారు. కొండచరియలు విరిగిపడటంతో పలువురు శిథిలాల కింద చిక్కుకుపోయారని అన్నారు. సుమారు 11లక్షలకు పైగా ప్రజలు తుపానుతో తీవ్రంగా ప్రభావితమయ్యారని, సుమారు 2 లక్షలమంది నిరాశ్రయులయ్యారని విపత్తు నిర్వహణ కేంద్రం ఒక ప్రకటనలో తెలిపింది. దిత్వా తుఫాను కారణంగా శ్రీలంకలోని అనేక జిల్లాల్లో రికార్డు స్థాయిలో వర్షాలు కురుస్తున్నాయని, పలు చోట్ల కొండచరియలు విరిగిపడ్డాయని వెల్లడించింది. సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. నిషేధిత జోన్‌లో చిక్కుకున్న ప్రయాణికులను తరలించేందుకు తమ హెలికాప్టర్లు శ్రీలంక అధికారులతో కలిసి హైబ్రిడ్ రెస్క్యూ మిషన్ చేపట్టాయని భారత వైమానిక దళం తెలిపింది. బాధిత కుటుంబాలను ఆదుకుంటామని శ్రీలంక అధ్యక్షుడు దిసనాయకె తెలిపారు.

----------

# కేరళ సిఎం పినరయ్ విజయన్‌కు ఇడి నోటీసులు

## రూ.2,000 కోట్ల మసాలా బాండ్ కేసులో నోటీసులు జారీ

తిరువనంతపురం **డిసెంబర్1ప్రజావినికిడి,**కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్‌కు కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ షాకిచ్చింది. రూ.2,000 కోట్ల మసాలా బాండ్ కేసులో నోటీసులు జారీ చేసింది. సీఎంతోపాటూ ఆయన పర్సనల్ సెక్రటరీ, ఆర్థికశాఖ మాజీ మంత్రి థామస్ ఐజాక్‌కు సోమవారం షోకాజ్ నోటీసులు పంపింది. 2019లో మసాలా బాండ్ జారీలో విదేశీ మారకపు నిర్వహణ చట్టాన్ని ఉల్లంఘించారనే ఆరోపణలపై ఈ నోటీసులు జారీ చేసింది. రూ.466 కోట్ల లావాదేవీలకు సంబంధించి ఈ నోటీజులు జారీ చేసినట్లు తెలిసింది. రాష్ట్ర అభివృద్ధి కోసం రూ.50 వేల కోట్లను సేకరించే ప్రణాళికలో భాగంగా




పినరయి విజయన్ ప్రభుత్వం ఈ బాండ్లను తీసుకువచ్చింది. అయితే ఈ నిధులను అక్రమంగా మళ్లించారని, ఫెమా చట్టాన్ని ఉల్లంఘించారని ఈడీ ఆరోపిస్తోంది. దానిలో భాగంగా ఈ జనవరిలో థామస్‌కు దర్యాప్తు సంస్థ సమన్లు జారీ చేసింది. ప్రస్తుతం ఇచ్చిన షోకాజ్ నోటీసులు రూ.468 కోట్ల లావాదేవీలకు సంబంధించినవని అధికారులు వెల్లడించారు. ఈ నోటీసుల కింద సీఎం వ్యక్తిగతంగా దర్యాప్తు సంస్థ ముందు హాజరుకావాల్సిన అవసరం లేదు.2019లో మసాలా బాండ్ జారీలో విదేశీ మారకపు నిర్వహణ చట్టాన్ని ఉల్లంఘించారనే ఆరోపణలపై ఈ నోటీసులు జారీ అయ్యాయి. 2019లో కేరళ రాష్ట్రం మసాలా బాండ్లను జారీచేసింది. ఆ తరహా బాండ్లను జారీ చేసిన తొలి రాష్ట్రం కేరళనే. భారత సంస్థలు విదేశాల్లో స్థానిక కరెన్సీలో కాకుండా భారత కరెన్సీలో వీటిని జారీ చేశాయి. దేశీయంగా వృద్ధికి దోహదపడేలా విదేశీ ఇన్వెస్టర్ల నుంచి నిధులు సేకరించడం, రూపాయి అంతర్జాతీయాకరణ వీటి ఉద్దేశం. ఈ బాండ్ల ద్వారా కేరళ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్‌మెంట్ ఫండ్ బోర్డ్ రూ.2వేల కోట్లమేర సమీకరించింది. తర్వాత అవి లండన్ ఎక్స్ఛేంజీకి ఎంట్రీ ఇవ్వడం ద్వారా ఆ మొత్తం విలువ రూ.2,150 కోట్లకు పెరిగింది.

----------

# వన్డేలే నా ఫ్యూచర్..

- **టెస్టుల్లో కం బ్యాక్ ఇవ్వడం కుదరదు**
- **విరాట్ కోహ్లీ కీలక వ్యాఖ్యలు**

దక్షిణాఫ్రికాతో జరిగిన వన్డే సిరీస్‌ను విరాట్ కోహ్లీ అద్భుతమైన సెంచరీతో మొదలుపెట్టాడు. వన్డే కెరీర్ లో కోహ్లీకిది 52వ సెంచరీ. మ్యాచ్ తర్వాత, అతను టెస్ట్ క్రికెట్‌లోకి తిరిగి వస్తాడా అని గత కొంతకాలం నుంచి అడుగుతున్న ప్రశ్నకు సమాధానం చెప్పాడు. ాంచీలో జరిగిన తొలి వన్డేలో 135 పరుగులు చేసి, మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్‌గా నిలిచిన తర్వాత, కోహ్లీ ప్రస్తుతం వన్డే ఫార్మాట్‌పై మాత్రమే దృష్టి పెడుతున్నానని స్పష్టం చేశాడు. "ఇది ఇలాగే ఉండబోతోంది, నేను ఒకే ఫార్మాట్ ఆడుతున్నాను" అని కోహ్లీ చేసిన ఈ ప్రకటన రన్ మేషిన్ ఫ్యూచర్ ప్లాన్ ఏంటన్నది తేలిపోయింది. రాంచీలో జరిగిన తొలి మ్యాచ్‌లో కోహ్లీ 120 బంతుల్లో 135 పరుగులు చేసి తన 52వ వన్డే సెంచరీని పూర్తి చేసుకున్నాడు. తద్వారా ఇప్పటికీ వైట్ బాల్ కింగ్ తానేనని మరోసారి నిరూపించాడు. అతని ఇన్నింగ్స్ భారత్‌ను పటిష్ట స్థితికి వెళ్లడంతో పాటు ఉత్కంఠపోరులో విజయాన్ని అందించింది. మ్యాచ్ అనంతరం జరిగిన కార్యక్రమంలో టెస్ట్ క్రికెట్‌లోకి మళ్లీ వస్తారా అని ప్రశ్నించగా, కోహ్లీ ఏమాత్రం సంకోచించకుండా, ఇప్పుడు తన శరీరం, మనసు అవసరాలను అర్థం చేసుకున్నానని, ప్రస్తుతం ఒకటి కంటే ఎక్కువ ఫార్మాట్‌లు ఆడటం సాధ్యం కాదని స్పష్టం చేశాడు. టెస్టుల్లో కం బ్యాక్ ఇవ్వడం కుదరదని తేల్చి చెప్పేశాడు.కొద్ది రోజుల క్రితం, బీసిసిఐ కొంతమంది అనుభవజ్ఞులైన ఆటగాళ్లను తిరిగి టెస్ట్ జట్టులోకి తిరిగి తీసుకురావాలని యోచిస్తోందని వార్తలు వచ్చాయి. ఇందులో కోహ్లీ, రోహిత్ పేర్లు ఉన్నాయి. 37 ఏళ్ల వయసులో కోహ్లీ మునుపటిలా అన్ని ఫార్మాట్లలో కొనసాగలేనని భావిస్తున్నాడు. మ్యాచ్‌కు ఒక రోజు ముందు తాను పూర్తిగా విశ్రాంతి తీసుకున్నానని, తద్వారా ఎనర్జీ నిలుపుకున్నానని చెప్పాడు. తన



మనస్సు చురుకుగా ఉన్నంత వరకు, శరీరం ఫిట్‌గా ఉన్నంత వరకు, ఆట మరింత సులభం అనిపిస్తుందని" కోహ్లీ పేర్కొన్నాడు. పిచ్ ప్రారంభంలో బ్యాటింగ్‌కు ఈజీ అనిపించిందని, కానీ తర్వాత నెమ్మదించింది. అటువంటి పరిస్థితిలో, అవగాహన, షాట్ సెలక్షన్, అనుభవం చాలా ఉపయోగపడ్డాయి. ప్రాక్టీస్‌పై నమ్మకం ఉంచనని, తన మానసిక బలం, ఆటపై ఉన్న ఇష్టం, డెడికేషన్‌పై నమ్మకం ఉంచుతానని' కోహ్లీ స్పష్టం చేశాడు. తాను కేవలం వన్డేలు మాత్రమే ఆడాలని భావిస్తున్నట్లు కోహ్లీ స్వయంగా ప్రకటించాడు. అంటే 2027 వన్డే వరల్డ్ కప్ కోసం ఒక్క ఫార్మాట్లోనే కొనసాగుతున్నట్లు ఇండైరెక్టుగా కోహ్లీ చెప్పకనే చెప్పేశాడు. దాంతో వన్డే వరల్డ్ కప్ వరకు కోహ్లీ ఆడతాడా అనే ఊహాగానాలకు చెక్ పెట్టాడు.కోహ్లీ ఇదే ఫిట్ నెస్ మెయింటైన్ చేస్తే ఈజీగా మరో మూడేళ్లు క్రికెట్ ఆటగలడు. అందులోనూ కేవలం ఒకే ఫార్మాట్లో ఆడుతున్నందున అంతగా ఒత్తిడి, అలసట సైతం అనిపించవు. మధ్యలో ఏడాదికి రెండు నెలలపాటు ఐపీఎల్ సీజన్ తో బిజీగా ఉంటాడు. కనుక వచ్చే వరల్డ్ కప్ కోహ్లీ లక్ష్యమని తేలిపోయింది. తొలి వన్డేలో రోహిత్ శర్మతో కలిసి 135 పరుగుల శతక భాగస్వామ్యం భారత ఇన్నింగ్స్ ను నిలబెట్టింది. కోహ్లీ సెంచరీ అయితే మరో లెవల్ అనిపించింది.

# ముచ్చల్‌కు ముందే ప్రేమ వ్యవహారం



క్రికెటర్ స్మృతి మంధానా, బాలీవుడ్ మ్యూజిక్ డైరెక్టర్ పలాష్ ముచ్చల్ వివాహం చివరి నిమిషంలో ఆగిపోవడం తెలిసిందే. త్వరలోనే వీరిద్దరూ పెళ్లి పీటలు ఎక్కుతారని పలాష్ తల్లి ఇటీవల మీడియాకు తెలిపారు. కానీ పలాష్ ముచ్చల్ ముందే ప్రేమ వ్యవహారం నడిపించాడని, మంధానాను మోసం చేశాడంటూ లవర్‌తో జరిపిన చాటింగ్ స్క్రీన్ షాట్లు వైరల్ అయ్యాయి. వాస్తవానికి పలాష్ ముచ్చల్, స్మృతి మంధానా నవంబర్ 23న వివాహం చేసుకోవాల్సి ఉంది. పెళ్లికి సంబంధించిన వేడుకలు రెండు, మూడు రోజులు ఘనంగా జరిగాయి. వారి హల్దీ, మెహందీ, సంగీత్ వీడియోలు, ఫొటోలు సోషల్ మీడియాలో చాలా వైరల్ అయ్యాయి. కానీ, అకస్మాత్తుగా వారి పెళ్లి వాయిదా పడిందనే వార్తలు వచ్చాయి. స్మృతి మంధాన తండ్రి ఆరోగ్యం అకస్మాత్తుగా క్షీణించింది. దీని కారణంగా, ఆయనను కుటుంబసభ్యులు ఆసుపత్రిలో చేరాల్సి వచ్చింది. స్మృతి తండ్రి ఆసుపత్రిలో ఉండటంతో, ఆ సమయంలో తాను పెళ్లి చేసుకోలేనంటూ మంధాన తన వివాహాన్ని వాయిదా వేసుకుందని సన్నిహితులు తెలిపారు. ఆ మరుసటి రోజే పలాష్ అస్వస్థతకు లోనయ్యాడని వార్తలు వచ్చాయి. ఇప్పుడు పెళ్లి వాయిదా పడిన తర్వాత పలాష్ ముచ్చల్ తొలిసారి బయట కనిపించాడు. మ్యూజిక్ డైరెక్టర్ పలాష్ ముచ్చల్ విమానాశ్రయంలో కనిపించాడు. అతను పూర్తి బ్లాక్ ఔట్ ఫిట్ లుక్ లో కనిపించాడు. పలాష్ బ్లాక్ షర్ట్, ప్యాంటు ధరించాడు. చేతిలో పుస్తకం, ఫోన్‌తో కనిపించాడు. పెళ్లి వాయిదా తరువాత తొలిసారి పలాష్ ముచ్చల్ కనిపించడంతో వీడియో చాలా వేగంగా వైరల్ అవుతోంది.స్మృతి మంధాన, పలాష్‌ల పెళ్లి వాయిదా పడిన తర్వాత, పలాష్ క్రికెటర్ స్మృతిని మోసం చేశాడని సోషల్ మీడియాలో వార్తలు వచ్చాయి. పలాష్ ప్రేమించిన అమ్మాయితో చాట్ చేసినట్లు కూడా వైరల్ అయింది. దీనిపై పలాష్, స్మృతి మంధానా గానీ ఇంకా స్పందించ లేదు. పలాష్ కజిన్ పలాష్‌కు మద్దతు ఇచ్చింది. పలాష్ తల్లి సైతం వారి పెళ్లి గురించి అప్‌డేట్ ఇచ్చింది. హిందుస్థాన్ టైమ్స్‌తో మాట్లాడుతూ, స్మృతి తండ్రికి ఆరోగ్యం బాగాలేని కారణంగా పెళ్లిని వాయిదా వేయాలని పలాష్ మొదటగా చెప్పాడని ఆయన పలాష్ తల్లి అమితా తెలిపారు. స్మృతి మంధానకు తండ్రి అంటే చాలా ఇష్టమని, పలాష్ సైతం ఆయనను చాలా గౌరవిస్తాడని చెప్పారు. స్మృతితో ఉన్నట్లుగానే పలాష్‌తోనూ మంధాన తండ్రి ఎక్కువ సన్నిహితంగా ఉంటాడని తెలిపారు. స్మృతి, పలాష్‌ల పెళ్లి ఆగిపోయిందా, లేక వాయిదా వేశారా అనే విషయంపై ఇంకా క్లారిటీ లేదు. మంధాన కుటుంబం నుంచి పెళ్లి గురించి ఎలాంటి స్పందన లేదు. కానీ పలాష్ వైపు నుంచి మాత్రం వివాహ వేడుక త్వరలో జరుగుతుందని చెబుతున్నారు.

# క్రికెటర్ రిటైర్మెంట్‌పై వెనక్కి తగ్గొచ్చా



టీ20 ప్రపంచ కప్ 2024 తర్వాత విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ ఫార్మాట్-నిర్దిష్ట రిటైర్మెంట్ ప్రకటించినప్పుడు, భారత అభిమానులకు ఇది సహజమైన చర్యగా అనిపించింది, కానీ మే 2025 వచ్చేసరికి, ఇద్దరు దిగ్గజాలు టెస్ట్ క్రికెట్ నుంచి రిటైర్మెంట్ తీసుకోవడంతో మొత్తం భారత క్రికెట్ ప్రపంచం ఆశ్చర్యపోయింది. దీంతో టెస్ట్ అభిమానులు కోహ్లీ రిటైర్మెంట్ వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేయడంతో, ఒక ఆటగాడు ఎన్నిసార్లు అయినా రిటైర్మెంట్ తీసుకోవచ్చు. రిటైర్మెంట్, తిరిగి రావడానికి ఐసిసి ఎటువంటి పరిమితిని విధించలేదు. అంటే, ఆటగాడు కోరుకుంటే ఎన్నిసార్లు అయినా రిటైర్మెంట్ తీసుకోవచ్చు. ఎన్నిసార్లు అయినా జట్టులోకి తిరిగి రావచ్చు. ఆటగాడు తిరిగి వచ్చే పరిస్థితిలో తన బోర్డు, సెలెక్టర్ల నుండి అధికారిక అనుమతి తీసుకోవాలని ఐసిసి చెబుతోంది. ఆడాలా వద్దా అనేది పూర్తిగా కొత్త టీమ్ మేనేజ్‌మెంట్, క్రికెట్ బోర్డు చేతుల్లో మాత్రమే ఉంటుంది. రిటైర్మెంట్ ఎల్లప్పుడూ వయస్సు కారణంగా తీసుకోరు. దీని వెనుక చాలా కారణాలు ఉండవచ్చు – ఫిట్‌నెస్ తగ్గిపోవడం, పనితీరు ఒత్తిడి, జట్టులో స్థానం గురించి అనిశ్చితి, వ్యక్తిగత కారణాలు, నిరంతరం ఆడుతూ ఉండటం వల్ల కలిగే మానసిక అలసట, వివాదం లేదా విమర్శలకు దూరంగా ఉండటం. ఆటగాళ్ళు కొన్నిసార్లు భావోద్వేగాలలో కూడా నిర్ణయాలు తీసుకుంటారు, తరువాత పరిస్థితులు మారినప్పుడు తిరిగి రావడానికి మార్గం వెతుకుతారు. క్రికెట్ చరిత్రలో, ఆటగాళ్ళు పదేపదే రిటైర్మెంట్ తీసుకున్న, అన్నిసార్లు తిరిగి వచ్చిన అనేక ఉదాహరణలు ఉన్నాయి. షాహిద్ అఫ్రిది అత్యధిక సార్లు రిటైర్ అయిన ఆటగాడు. అఫ్రిది 2006లో టెస్ట్ క్రికెట్ వదిలేశాడు, ఆ తర్వాత కొన్ని నెలల్లో తిరిగి వచ్చాడు. 2011లో అంతర్జాతీయ క్రికెట్ నుంచి రిటైర్మెంట్ తీసుకున్నాడు, కానీ మళ్ళీ తిరిగి వచ్చాడు. అతని కెరీర్ రిటైర్మెంట్- రిటర్న్ కథలా ఉంది. మొహమ్మద్ అమీర్ 2020లో రిటైర్మెంట్ తీసుకుని 2024లో తిరిగి వచ్చాడు. 2020లో అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన అమీర్, టీ20 ప్రపంచ కప్ 2024 కోసం తిరిగి రావాలని ప్రకటించి మళ్ళీ చర్చల్లోకి వచ్చాడు. బెన్ స్టోక్స్ 2022లో వన్డేల నుంచి రిటైర్ అయ్యాడు, కాని 2023 ప్రపంచ కప్‌లో ఇంగ్లాండ్‌ను రక్షించడానికి మళ్ళీ వచ్చాడు. కెవిన్ పీటర్సన్ 2011లో వైట్ బాల్ రిటైర్మెంట్ తీసుకున్నాడు. కొన్ని నెలల తర్వాత తిరిగి వచ్చాడు. ఆటగాడి తిరిగి రావడానికి ఎటువంటి ఆంక్షలు విధించలేదు. ఇది పూర్తిగా సెలెక్టర్లు, బోర్డు, ఆటగాడి ఇష్టతపై ఆధారపడి ఉంటుంది. కాబట్టి, ఈ రోజు ఒక ఆటగాడు రిటైర్ అయితే, ఈ నిర్ణయం ఎల్లప్పుడూ అంతిమం కాదని అభిమానులు అర్థం చేసుకోవాలి, తిరిగి రావడానికి మార్గం ఎల్లప్పుడూ తెరిచే ఉంటుంది. దక్షిణాఫ్రికాతో జరిగిన వన్డే సిరీస్‌ను కోహ్లీ గొప్పగా ప్రారంభించాడు. టెస్టు క్రికెట్‌కు తిరిగి వస్తాడా అనే ప్రశ్నకు స్పష్టమైన ముగింపు పలికాడు. మొదటి వన్డేలో 135 పరుగుల అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికైన తర్వాత, తాను ప్రస్తుతం వన్డే ఫార్మాట్‌పై పూర్తి స్థాయిలో దృష్టి పెడతానని కోహ్లీ స్పష్టంగా చెప్పాడు. "ఇలానే ఉంటుంది, నేను ఒకే ఫార్మాట్‌లో ఆడుతున్నాను" అని కోహ్లీ ప్రకటన తన భవిష్యత్తు ప్రణాళికలను స్పష్టంగా వివరిస్తుంది.

# 2027 ప్రపంచ కప్ వరకు ఢోకా లేదు

**కోహ్లీకి భారత జట్టు బ్యాటింగ్ కోచ్ ఫుల్ సపోర్ట్**


**కోహ్లీపై ప్రశంసల వర్షం కురిపించిన సితాంశు కోటక్**

భారత్, సౌతాఫ్రికా మధ్య జరిగిన తొలి వన్డే మ్యాచ్‌లో విరాట్ కోహ్లీ అద్భుతమైన సెంచరీతో టీమిండియా విజయంలో కీలక పాత్ర పోషించాడు. ఈ అద్భుత ప్రదర్శన తర్వాత భారత జట్టు బ్యాటింగ్ కోచ్ సితాంశు కోటక్ కోహ్లీపై ప్రశంసల వర్షం కురిపించారు. ముఖ్యంగా కోహ్లీ భవిష్యత్తు గురించి వస్తున్న ఊహాగానాలను ఆయన పూర్తిగా తోసిపుచ్చారు. కోహ్లీ ఫామ్, ఫిట్‌నెస్ ప్రపంచ స్థాయిలోనే ఉన్నాయని, అందుకే 2027 ఐసీసీ ప్రపంచ కప్ వరకు అతని స్థానం ప్రశ్నార్థకం కాదని కోటక్ స్పష్టం చేశారు. అయితే కోహ్లీ-రోహిత్ మధ్య కమ్యూనికేషన్ గ్యాప్ ఉన్నట్లు వస్తున్న వార్తల నేపథ్యంలో బీసీసీఐ అత్యవసర సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేయనుంది.రాంచీలో జరిగిన మొదటి వన్డేలో విరాట్ కోహ్లీ 135 పరుగుల అద్భుతమైన ఇన్నింగ్స్‌తో జట్టుకు విజయాన్ని అందించాడు. ఈ ప్రదర్శన తర్వాత కోటక్ అతన్ని కొనియాడారు. "ఇది నిస్సందేహంగా అద్భుతమైన ఇన్నింగ్స్. కోహ్లీ చాలా బాగా బ్యాటింగ్ చేశాడు. అతను పూర్తిగా అసాధారణమైన ఆటగాడు, బాధ్యత తీసుకుని అతను ఆడిన విధానం చాలా బాగుంది" అని కోటక్ అన్నారు. కోహ్లీ టెస్ట్, 20ల నుంచి రిటైర్ అయిన తర్వాత అతని భవిష్యత్తుపై వస్తున్న చర్చలను కోటక్ తోసిపుచ్చారు. కోహ్లీ తన ఫామ్, ఫిట్‌నెస్‌తో యువ ఆటగాళ్లు కలలు కనే స్థాయిలో ఇంకా ప్రదర్శన ఇస్తున్నప్పుడు, అతని భవిష్యత్తు గురించి చర్చించాల్సిన అవసరం లేదని కోటక్ స్పష్టం చేశారు. "అతని ఫిట్‌నెస్ చూస్తే, అతని గురించి ఏ ప్రశ్నలు అడగాల్సిన అవసరం లేదు" అని కోచ్ బలంగా నొక్కి చెప్పారు. మ్యాచ్ సమయంలో కోహ్లీ వెన్ను సమస్యతో ఫిజియోల వద్ద చికిత్స తీసుకున్న విషయంపై.. "నాకు తెలిసినంతవరకు అతని వీపు బాగానే ఉంది. అతను పర్వాలేదు" అని కోటక్ తెలిపారు. విరాట్ కోహ్లీతో పాటు రోహిత్ శర్మపై



వస్తున్న విమర్శలను కూడా కోటక్ కొట్టిపారేశారు. కోహ్లీ, రోహిత్ ఇద్దరూ ప్రాక్టీస్ సమయంలో యువ ఆటగాళ్లకు తమ అనుభవంతో వారికి మార్గనిర్దేశం చేస్తున్నారని కోచ్ పేర్కొన్నారు. జట్టుకు అవసరమైనప్పుడు వారు బలమైన ప్రదర్శన ఇస్తున్నారని వివరించారు. రెండో వన్డేకు ముందు, జట్టు నిర్వహణ, సీనియర్ ఆటగాళ్ల మధ్య కమ్యూనికేషన్‌ను మెరుగుపరచడానికి బీసీసీఐ ఒక ముఖ్యమైన సమావేశాన్ని ఏర్పాటు చేసింది. ఈ ముఖ్యమైన సమావేశం డిసెంబర్ 3న రాయ్‌పూర్‌లో జరగనుంది. బీసీసీఐ కార్యదర్శి దేవాజిత్ సైకియా.. సంయుక్త కార్యదర్శి ప్రభ్‌తేజ్ సింగ్ భాటియా, ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్, చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ ఈ సమావేశానికి హాజరయ్యే అవకాశం ఉంది. విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ వంటి సీనియర్ ఆటగాళ్లు, ప్రస్తుత టీమ్ మేనేజ్‌మెంట్ మధ్య ఉన్న కమ్యూనికేషన్ గ్యాప్‌ను తగ్గించడమే ఈ సమావేశం ప్రధాన లక్ష్యం. సెలెక్టర్లు, జట్టు నిర్వహణ పూర్తిగా ఏకీభవించేలా చూడటం, ఆటగాళ్ల కోసం మెరుగైన అభివృద్ధి ప్రణాళికలు, మొత్తం జట్టు పనితీరును మెరుగుపరచడం బీసీసీఐ లక్ష్యంగా పెట్టుకుంది.

# గంభీర్, అగార్కర్‌తో బీసీసీఐ సమావేశం



రాంచీ వన్డేలో సౌతాఫ్రికాపై సీనియర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ అద్భుతంగా రాణించారు. జట్టు భారీ స్కోర్ సాధించడంలో ఈ ఇద్దరు స్టార్లు బలమైన పునాది వేశారు. సొంతగడ్డపై టెస్టు సిరీస్ కోల్పోయిన పరిస్థితుల్లో, రో-కో టచ్‌లోకి రావడం భారత్‌కు కలిసొచ్చే అంశం. అయితే సీనియర్లు ఫామ్‌లోకి వచ్చిన నేపథ్యంలో భారత్ హెడ్ కోచ్, చీఫ్ సెలక్టర్ అజిత్ అగార్కర్‌తో బీసీసీఐ సడెన్‌గా మీటింగ్ ఏర్పాటు చేయనున్నట్లు తెలుస్తోంది. సౌతాఫ్రికాతో రెండో వన్డేకు ముందుగానే ఈ మీటింగ్ ఉండనున్నట్లు జాతీయ మీడియాలో కథనాలు వస్తున్నాయి. డిసెంబర్ 3న సౌతాఫ్రికాతో రెండో వన్డే జరగనుంది. ఈ మ్యాచ్ కంటే ముందే ఈ మీటింగ్ ఏర్పాటు చేయనున్నారు. ఈ సమావేశానికి ఇటీవల నూతనంగా ఎన్నికైన బీసీసీఐ అధ్యక్షుడు మిథున్ మన్హాస్ హాజరవుతారో లేదో ఇంకా క్లారిటీ రాలేదు. కానీ, బీసీసీఐ సెక్రటరీ దేవజిత్ సైకియా, జాయింట్ సెక్రటరీ ప్రభ్‌తేజ్ సింగ్, కోచ్ గౌతమ్ గంభీర్, సెలక్షన్ కమిటీ చైర్మన్ అజిత్ అగార్కర్ పాల్గొననున్నట్లు తెలుస్తోంది. ఈ సమావేశంలో ముఖ్యంగా రోహిత్-కోహ్లీ భవిష్యత్ గురించే చర్చించే అవకాశం ఉంది. అక్టోబర్‌లో ఆస్ట్రేలియా సిరీస్, తాజాగా సౌతాఫ్రికాపై తొలి వన్డేలో రో-కో జోడీ రాణించింది. ఈ నేపథ్యంలో 2027 వన్డే వరల్డ్‌కప్ టోర్నీకి రోడ్ మ్యాప్, రోహిత్, కోహ్లీ విషయంలో ఎలా ముందుకు వెళ్లాలనే అంశాలపై చర్చ జరిగే అవకాశం ఉంది. అలాగే వచ్చే ఏడాది టీ20 వరల్డ్‌కప్ టోర్నీ ఉండనుంది. దాంతోపాటు టీమ్ఇండియా ఇటీవల సౌతాఫ్రికాతో 2-0తో టెస్టు సిరీస్ ఓడడంపై రివ్యూ నిర్వహించే ఛాన్స్ ఉంది. ఇలాంటివి మళ్లీ పునరావృతం కాకుండా, భవిష్యత్‌లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రణాళికలపై కీలక సమావేశం జరగనుంది.అయితే విరాట్-రోహిత్ టచ్‌లోకి రావడం, భారీ స్కోర్లు సాధిస్తున్న క్రమంలో గంభీర్, అగార్కర్‌తో బీసీసీఐ మీటింగ్ ఏర్పాటు చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఇప్పటికే ఈ ఇద్దరు టెస్టు ఫార్మాట్ నుంచి తప్పుకోవడానికి గంభీరే కారణం అనే ఆరోపణలు ఉన్నాయి. అభిమానుల్లోనూ ఈ సమావేశంపై ఆసక్తి ఏర్పడింది.

# అరుదైన ఘనతను సొంతం చేసుకున్న రో-కో జోడి

మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో భాగంగా భారత్, దక్షిణాఫ్రికా జట్ల మధ్య రాంచి వేదికగా జరిగిన తొలి వన్డే మ్యాచ్‌లో.. టీమిండియా నిర్ణీత 50 ఓవర్లలో భారత్ 8 వికెట్ల నష్టానికి 349 పరుగులు సాధించింది. అయితే తుది జట్టులో చోటు దక్కించుకున్న రో-కో జోడి ఓ అరుదైన ఘనతను సొంతం చేసుకుంది.రోహిత్ శర్మ-విరాట్ కోహ్లీ.. భారతదేశం తరపున అత్యధిక అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడిన జోడీగా చరిత్ర సృష్టించారు. ఈ క్రమంలో వీరు దిగ్గజ ఆటగాళ్లు సచిన్ టెండూల్కర్, రాహుల్ ద్రవిడ్ జోడీని అధిగమించారు. సచిన్-ద్రావిడ్ జోడి టీమిండియా తరుపున 391 అంతర్జాతీయ మ్యాచ్‌ల్లో బరిలోకి దిగారు. రాంచి మ్యాచ్‌లో బరిలోకి దిగడంతో రో-కో ద్వయం వీరి రికార్డును బ్రేక్ చేశారు. రోహిత్-కోహ్లీ తాజా మ్యాచ్‌తో కలిపి 392 అంతర్జాతీయ మ్యాచ్‌లో కలిసి బరిలోకి దిగారు. టీమిండియా తరఫున అత్యధిక అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడిన జోడీలు వీరే..1. రోహిత్ శర్మ - విరాట్ కోహ్లీ - 392లి మ్యాచ్‌లు2. సచిన్ టెండూల్కర్ - రాహుల్ ద్రవిడ్ - 391 మ్యాచ్‌లు3. రాహుల్ ద్రవిడ్ - సౌరవ్ గంగూలీ - 369 మ్యాచ్‌లు4. సచిన్ టెండూల్కర్ - అనిల్ కుంబ్లే - 367 మ్యాచ్‌లు5. సచిన్ టెండూల్కర్ - సౌరవ్ గంగూలీ - 341 మ్యాచ్‌లు 6. విరాట్ కోహ్లీ - రవీంద్ర జడేజా - 310 మ్యాచ్‌లు



# పెళ్లితో ఒక్కటైన సమంత-రాజ్ నిడిమోరు..



స్టార్ హీరోయిన్ సమంత తన అభిమానులకు పెద్ద సర్‌ప్రైజ్ ఇచ్చారు. గత కొంతకాలంగా తన ప్రేమ, పెళ్లి గురించి వస్తున్న ఊహాగానాలకు తెరదించుతూ, ప్రముఖ దర్శకుడు రాజ్ నిడిమోరును వివాహం చేసుకున్నారు. ఈ ఉదయం వీరి వివాహం అత్యంత నిరాడంబరంగా, ప్రైవేట్ గా జరిగింది. తమ పెళ్లికి సంబంధించిన తొలి ఫొటోలను సోషల్ మీడియాలో పంచుకుని ఈ విషయాన్ని సమంత అధికారికంగా ప్రకటించారు.తమిళనాడులోని కోయంబత్తూర్ సమీపంలో ఉన్న ప్రఖ్యాత ఈశా ఫౌండేషన్‌లోని లింగ భైరవి ఆలయంలో వీరి వివాహ వేడుక జరిగింది. అత్యంత సన్నిహితులు, కొద్దిమంది కుటుంబసభ్యుల సమక్షంలో ఈ వేడుకను పూర్తిచేశారు. అనంతరం సమంత, రాజ్ నిడిమోరు తమ ఇన్‌స్టాగ్రామ్ ఖాతాల్లో పెళ్లి ఫొటోలను షేర్ చేశారు.2024 నుంచి వీరిద్దరూ రిలేషన్‌షిప్‌లో ఉన్నారని ప్రచారం జరుగుతున్నప్పటికీ, వారు ఎప్పుడూ అధికారికంగా స్పందించలేదు. అయితే, గత కొద్ది నెలలుగా సమంత తన ఇన్‌స్టాగ్రామ్ పోస్టుల ద్వారా కొన్ని హింట్స్ ఇస్తూ వచ్చారు. ఇప్పుడు పెళ్లి చేసుకుని సస్పెన్స్ కు తెరదించారు. ప్రస్తుతం ఈ నూతన జంట ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతుండగా, అభిమానులు, సినీ ప్రముఖులు వారికి శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.



# రూమర్లు అంటే ఫ్రీ పీఆర్.

ప్రముఖ నటి మృణాల్ ఠాకూర్ తనపై వస్తున్న డేటింగ్ రూమర్లకు నవ్వుతూ సమాధానమిచ్చారు. నటుడు ధనుష్‌తో ఆమె రిలేషన్‌షిప్‌లో ఉన్నారంటూ కొంతకాలంగా జరుగుతున్న ప్రచారంపై ఆసక్తికరంగా స్పందించారు. ఇలాంటి పుకార్లను తాను ఉచిత ప్రచారంగా (ఫ్రీ పీఆర్) భావిస్తానంటూ తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో ఓ ఆసక్తికర పోస్ట్ పెట్టారు.మృణాల్ తన ఇన్‌స్టా హ్యాండిల్‌లో ఒక వీడియోను షేర్ చేశారు. అందులో ఆమె తలకు నూనె పెట్టిస్తుండగా గట్టిగా నవ్వుతూ కనిపించారు. ఈ వీడియోకు, "వాళ్ళు మాట్లాడుకుంటారు... మనం నవ్వుకుంటాం. రూమర్లు అంటే ఫ్రీ పీఆర్. నాకు ఉచితంగా వచ్చేవి ఇష్టం" అంటూ ఫన్నీ క్యాప్షన్ జోడించారు. ఆమె ఏ పుకారు గురించి మాట్లాడుతున్నారో ప్రత్యేకంగా చెప్పకపోయినా, ఇది ధనుష్‌తో తనపై వస్తున్న వదంతుల గురించేనని నెటిజన్లు భావిస్తున్నారు.

కొంతకాలంగా మృణాల్, ధనుష్ మధ్య ఏదో ఉందంటూ సోషల్ మీడియాలో ఊహాగానాలు చక్కర్లు కొడుతున్నాయి. ఇటీవల వారణాసి నుంచి దర్శకుడు ఆనంద్ ఎల్. రాయ్‌తో కలిసి ఉన్న ఫోటోలను ధనుష్ పోస్ట్ చేయగా, మృణాల్ దానిపై స్పందిస్తూ "ఎంత అద్భుతమైన ప్రయాణం! బ్లాక్‌బస్టర్! కల్ట్! లెగసీ!" అని కామెంట్ చేశారు. దీంతో ఈ ప్రచారం మరింత ఊపందుకుంది. ఈ నేపథ్యంలో మృణాల్ తాజా పోస్ట్ ప్రాధాన్యత సంతరించుకుంది.ఇక సినిమాల విషయానికొస్తే, మృణాల్ ప్రస్తుతం వరుణ్ ధావన్‌తో కలిసి 'హై జవాని తో ఇష్క్ హోనా హై' అనే హిందీ చిత్రంలో నటిస్తున్నారు. ఇది ఒక రొమాంటిక్ కామెడీ చిత్రంగా తెరకెక్కుతోంది.



# లెజెండరీ దర్శకుడి బయోపిక్‌లో తమన్నా..

కెరీర్‌లో విభిన్నమైన పాత్రలతో దూసుకుపోతున్న నటి తమన్నా భాటియాకు బాలీవుడ్ నుంచి మరో ప్రతిష్ఠాత్మక అవకాశం వచ్చినట్టు ప్రచారం జరుగుతోంది. భారతీయ సినిమా దిగ్గజ దర్శకుల్లో ఒకరైన వి. శాంతారాం జీవితకథ ఆధారంగా తెరకెక్కుతున్న బయోపిక్‌లో ఆమె నటించనున్నారని సమాచారం. ఈ చిత్రంలో శాంతారాం భార్య, అలనాటి ప్రముఖ నటి సంధ్య పాత్రలో తమన్నా కనిపించనున్నట్లు తెలుస్తోంది.ఈ ప్రతిష్ఠాత్మక చిత్రానికి 'చిత్రపతి వి. శాంతారాం' అనే టైటిల్‌ను పరిశీలిస్తున్నారు. బాలీవుడ్ యువ నటుడు సిద్ధాంత్ చతుర్వేది టైటిల్ రోల్‌లో నటిస్తుండగా, జాతీయ స్థాయిలో ప్రశంసలు పొందిన 'నటసామ్రాట్' చిత్ర దర్శకుడు అభిజిత్ దేశ్‌పాండే ఈ బయోపిక్‌కు దర్శకత్వం వహించనున్నారు. వి. శాంతారాం దర్శకత్వంలో వచ్చిన అనేక చిత్రాల్లో సంధ్య హీరోయిన్‌గా నటించారు. హిందీ, మరాఠీ భాషల్లో ఆమెకు మంచి గుర్తింపు ఉన్న నేపథ్యంలో ఈ బయోపిక్‌లో ఆమె పాత్రకు ఎంతో ప్రాధాన్యం ఉంటుందని చిత్ర వర్గాలు చెబుతున్నాయి.ఈ కథ విన్న వెంటనే తమన్నా పాత్ర చేయడానికి ఎంతో ఆసక్తి చూపి అంగీకరించినట్లు తెలుస్తోంది. గత కొంతకాలంగా విభిన్నమైన కథలను ఎంచుకుంటున్న ఆమె కెరీర్‌లో ఈ పాత్ర మరో మైలురాయిగా నిలుస్తుందని అభిమానులు భావిస్తున్నారు. ఈ సినిమా షూటింగ్ త్వరలోనే ప్రారంభం కానుంది. వి. శాంతారాం సినీ ప్రస్థానం, ఆయన ప్రయోగాలు, వ్యక్తిగత జీవితంలోని కీలక ఘట్టాలను ఈ చిత్రంలో ఆవిష్కరించనున్నారు.

# 'బలగం' వేణు, దిల్ రాజుల 'ఎల్లమ్మ' ప్రాజెక్ట్‌పై వీడిన సస్పెన్స్



'బలగం' చిత్రంతో గుర్తింపు తెచ్చుకున్న దర్శకుడు వేణు రూపొందిస్తున్న 'ఎల్లమ్మ' సినిమాపై గత రెండేళ్లుగా కొనసాగుతున్న గందరగోళానికి ఎట్టకేలకు తెరపడింది. ఈ చిత్రానికి హీరో ఖరారయ్యారని, త్వరలోనే అధికారిక ప్రకటన ఉంటుందని నిర్మాత దిల్ రాజు స్పష్టం చేశారు. దీంతో ఈ ప్రాజెక్ట్ ఆగిపోయిందంటూ వస్తున్న ఊహాగానాలకు ముగింపు పలికినట్టయింది.

గోవాలో జరుగుతున్న 56వ అంతర్జాతీయ ఫిల్మ్ ఫెస్టివల్‌లో పాల్గొన్న దిల్ రాజు మీడియాతో మాట్లాడుతూ ఈ కీలక విషయాలు వెల్లడించారు. "ఎల్లమ్మ సినిమాకు హీరో ఫైనల్ అయ్యాడు. త్వరలోనే అధికారిక ప్రకటన చేస్తాం. అలాగే, ఈ నెలలోనే హీరోయిన్ వివరాలను కూడా ప్రకటిస్తాం" అని ఆయన తెలిపారు. తమ బ్యానర్‌లో 2026లో ఆరు సినిమాలు విడుదల కానున్నాయని, ప్రస్తుతం 'రౌడీ జనార్దన్' షూటింగ్ జరుగుతోందని ఆయన వివరించారు.

'ఎల్లమ్మ' సినిమాను ప్రకటించినప్పుడు మొదట హీరోగా నాని పేరును ప్రకటించి ఫస్ట్‌లుక్ కూడా విడుదల చేశారు. అయితే కొన్ని కారణాల వల్ల ఆయన ప్రాజెక్ట్ నుంచి తప్పుకున్నారు. ఆ తర్వాత శర్వానంద్, నితిన్ పేర్లు వినిపించినా వారూ ఈ సినిమా నుంచి వైదొలిగారు. ఇలా ముగ్గురు హీరోలు మారడంతో సినిమా అసలు ఉంటుందా? లేదా? అనే అనుమానాలు మొదలయ్యాయి. తాజా ప్రకటనతో ఈ ప్రాజెక్ట్‌పై ప్రేక్షకుల్లో నెలకొన్న ఆసక్తి మళ్లీ పెరిగింది. ఇప్పుడు ఆ కొత్త హీరో ఎవరనే దానిపై సర్వత్ర ఆసక్తి నెలకొంది.

# ఆంధ్రా కింగ్ తాలూకా.. బిగ్ హీరో రియల్ సీన్!

అరటి పళ్ల సీన్.. అదేనండీ ఆంధ్రా కింగ్ తాలూకా మూవీలోని ఆ సన్నివేశం.. ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. సినీ వర్గాల్లో కూడా హాట్ టాపిక్ గా మారింది. ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని లీడ్ రోల్ లో నటించిన ఆంధ్రా కింగ్ తాలుకా రీసెంట్ గా ప్రేక్షకుల ముందుకు వచ్చిన విషయం తెలిసిందే. నవంబర్ 28వ తేదీన గ్రాండ్ గా విడుదలైంది.



ఫ్యాన్ బయోపిక్ గా రూపొందిన ఆ సినిమాలో కన్నడ నటుడు ఉపేంద్ర హీరో పాత్ర పోషించగా.. ఆయన వీరాభిమానిగా రామ్ కనిపించారు. పి.మహేష్ బాబు దర్శకత్వం వహించి ప్రశంసలు అందుకుంటున్నారు. తమ మేకింగ్ తో అందరినీ మెప్పించారు. అంతే కాదు తమ అభిమాన నటుడి కోసం ఎంత దూరమైన ఫ్యాన్స్ వెళతారనేదాన్ని అరటి పళ్ల సీన్ లో చూపించారు.

ఆంధ్రా కింగ్ తాలూకా మూవీలో రామ్ ఉంటున్న ఊరికి దగ్గరలో ఉపేంద్ర యాక్ట్ చేస్తున్న ఓ సినిమా షూటింగ్ జరుగుతుంది. దీంతో తన అభిమాన నటుడికి అరటి పళ్ళు బాగా ఇష్టమని తెలిసిన రామ్.. చాలా కష్టపడి ఉపేంద్ర మూవీ సెట్స్ దగ్గరకు వెళ్తారు. కొంత పడవ ప్రయాణం చేసి మరీ అరటి పళ్ల గెలను తీసుకెళ్లి ప్రొడ్యూసర్ కు ఇస్తారు.అయితే సేమ్ ఇలాంటి సీన్.. డైరెక్టర్ మహేష్ నిజజీవితంలో కూడా జరిగింది. ఇక్కడ రామ్ లాగే.. మహేష్ కూడా పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ కు అభిమాని. దీంతో కొన్నేళ్ల క్రితం వైజాగ్ వెళ్లారట పవన్ కళ్యాణ్. అప్పుడు ఆయన ఒక హొటల్ లో బస చేయగా.. స్థానిక ఎమ్మెల్యే పీఏతో మహేష్ కాంటాక్ట్ లో అప్పటికే ఉన్నారట. ఎలా అయినా కలవాలని అనుకున్నారేమో మరి.ఆ సమయంలో పవన్ కు భోజనం తీసుకెళ్లే ఛాన్స్ ఉందని మహేష్ కు ఆ ఎమ్మెల్యే పీఏ చెప్పారట. దీంతో వెంటనే ఓకే చెప్పిన మహేష్.. పవన్ కు అరటి పళ్లు ఇష్టమని తెలుసుకున్నారు. కానీ వాటిని కొందామంటే ఎక్కడా దొరకలేదు. చాలా కష్టపడి అరటి పళ్లను.. ఒక షాపు వద్ద కొనుగోలు చేశారు. అయితే తక్కువ రేట్ కే ఇచ్చేద్దామని షాప్ వాడు అనుకున్నాడట.

# మాల్దీవుల్లో మంచు లక్ష్మి గ్యాంగ్ రచ్చ..



సోషల్ మీడియాలో ఎప్పుడూ యాక్టివ్‌గా ఉంటూ, తన లైఫ్ అప్‌డేట్స్‌ను అభిమానులతో పంచుకునే మంచు లక్ష్మి.. ప్రస్తుతం ఫుల్ వెకేషన్ మూడ్‌లో ఉన్నారు. సినిమాలకు, షూటింగ్‌లకు కాస్త బ్రేక్ ఇచ్చి తన క్లోజ్ ఫ్రెండ్స్‌తో కలిసి మాల్దీవుల్లో వాలిపోయారు. అక్కడ ఈ సెలబ్రిటీ గ్యాంగ్ చేస్తున్న సందడి అంతా ఇంతా కాదు. ఆ ఫొటోలు, వీడియోలు ఇప్పుడు ఇంటర్నెట్‌లో తెగ ట్రెండ్ అవుతున్నాయి.ఈ వెకేషన్‌లో మంచు లక్ష్మి గారితో పాటు స్టార్ హీరోయిన్లు రకుల్ ప్రీత్ సింగ్, ప్రగ్యా జైస్వాల్, నటుడు జాకీ భగ్నానీ తదితరులు ఉన్నారు. వీరంతా కలిసి మాల్దీవుల్లోని ప్రముఖ లగ్జరీ రిసార్ట్ లో విడిది చేశారు. "మనసుకు నచ్చిన వాళ్లతో వెళ్లే ట్రిప్ ఇచ్చే హాయి ఎరెక్కడా దొరకదు" అంటూ లక్ష్మి షేర్ చేసిన పోస్ట్ వారి మధ్య ఉన్న బాండింగ్‌ను చూపిస్తోంది.ఇక అక్కడ వీరు చేసే అల్లరి మామూలుగా లేదు. స్పీడ్ బోట్లపై సముద్రం మధ్యలోకి వెళ్లి షికార్లు కొడుతూ ఫుల్‌గా ఎంజాయ్ చేస్తున్నారు. ముఖ్యంగా బోట్‌పై అందరూ కలిసి డ్యాన్స్ చేస్తున్న వీడియో నెటిజన్లను విశేషంగా ఆకట్టుకుంటోంది. ఈ వీడియోలో హీరోయిన్లంతా ఫుల్ జోష్‌లో కనిపిస్తున్నారు. ఈ ట్రిప్‌లో సెలబ్రిటీల అవుట్‌ఫిట్స్ కూడా హైలైట్‌గా నిలిచాయి.నియాన్ గ్రీన్ కలర్ డ్రెస్‌లో మంచు లక్ష్మి ఎంతో స్టైలిష్‌గా, గ్లామరస్‌గా కనిపిస్తుండగా.. ప్రగ్యా జైస్వాల్ వైట్ డ్రెస్‌లో మెరిసిపోతున్నారు. రకుల్ కూడా ట్రెండీ వేర్‌లో ఆకట్టుకుంటున్నారు. సముద్ర తీరాన వీరి గ్లామర్ కి ఫ్యాన్స్ ఫిదా అవుతున్నారు. సినిమాలతో ఎంత బిజీగా ఉన్నా.. అప్పుడప్పుడు ఇలా ఫ్రెండ్స్‌తో కలిసి రిఫ్రెష్ అవ్వడం మంచు లక్ష్మికి అలవాటు. ప్రస్తుతం ముంబైలో ఉంటూ కెరీర్‌పై ఫోకస్ పెట్టిన ఆమె, ఇలాంటి వెకేషన్లతో లైఫ్‌ను బ్యాలెన్స్ చేసుకుంటున్నారు.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613